



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 326 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 14-03-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00

## నేటి నుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం
- సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ -మిగతా 2 లో






## మూసీ పేరిట రేవంత్ లూటిఫికేషన్‌కు వ్యతిరేకం

- మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా
- సీఎం రేవంత్‌కు హరీష్ రావు ప్రశ్నలు

హైదరాబాద్,

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు మూసి బ్యూటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 8 సూటి ప్రశ్నలు సంధించారు. వీటికి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి మూసి బ్యూటిఫికేషన్‌పై ప్రెజంటేషన్ ఇస్తున్న సందర్భంగా మొదట తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలన్నారు. మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, మూసీ పేరిట రేవంతు చేస్తున్న లూటిఫికేషన్ కు మాత్రమే వ్యతిరేకమని ,సుందరీకరణ పేరిట వేలాది మందిని నిరాశ్రయులుగా చేస్తుండటానికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో మొదట మూసీ బ్యూటీఫికేషన్ కు శ్రీకారం చుట్టామని, రూ. 4వేల కోట్లతో 32 ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, -మిగతా 2 లో



## కోమాలో ఇరాన్ కొత్త సుప్రీం లీడర్?

- మొజ్తబా ఖమేనీకి తీవ్ర గాయాలు
- రెండు కాళ్లు కోల్పోయినట్లు సమాచారం.
- 'ది సన్' సంచలన కథనం!

లండన్:

ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కోమాలో ఉన్నట్లు బ్రిటన్‌కు చెందిన వార్తాపత్రిక 'ది సన్' పేర్కొంది. దాడుల్లో తీవ్రంగా గాయపడిన ఆయన ఒకటి లేదా రెండు కాళ్లను కోల్పోయినట్లు తెలిపింది. అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేత్ కూడా ఈ వాదనకు మద్దతు ఇచ్చారు. దాడుల్లో తీవ్రంగా గాయపడిన మోజ్తాబా ముఖం కూడా వికృతంగా మారి ఉంటుందని ప్రెస్ బ్రీఫింగ్‌లో ఆయన అన్నారు.కాగా, ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. ఆయన కుమారుడైన 56 ఏళ్ల మొజ్తబా ఖమేనీ కూడా ఈ దాడుల్లో లేదా ఆ తర్వాత జరిగిన దాడుల్లో తీవ్రంగా గాయపడినట్లు బ్రిటీష్ టాబ్లాయిడ్ 'ది సన్' పేర్కొంది. టెహ్రాన్‌లోని సినా యూనివర్సిటీ ఆసుపత్రిలో గట్టి భద్రత మధ్య ఆయన చికిత్స పొందుతున్నట్లు తెలిపింది. మరోవైపు మొజ్తబా ఖమేనీ చికిత్స గురించి ఒక ఇరాన్ నేత వివరాలు వెల్లడించినట్లు 'ది సన్' తెలిపింది. 'మా నాయుకుడు చాలా తీవ్రమైన స్థితిలో ఉన్నారు. ఒకటి లేదా రెండు కాళ్ళు -మిగతా 2 లో

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం


## అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది



- 20 టీఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం
- ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం
- వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు
- నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు
- మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?
- మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్

మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. -మిగతా 2 లో



## కూలిన అమెరికా రీఫ్యూయలింగ్ విమానం

- ఇరాక్‌లో కూలినట్లు ప్రకటించిన అమెరికా
- తామే కూల్చామన్న ఇరాక్ రెబల్స్..తోసిపుచ్చిన అగ్రరాజ్యం

వాషింగ్టన్

అమెరికా వాయుసేనకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో గురువారం కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారో అమెరికా అధికారులు ప్రకటించలేదు. సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. రెండు సైనిక ట్యాంకర్ విమానాలు ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన జరిగినట్లు వెల్లడించింది. రెండో విమానం సురక్షితంగా దిగినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాక్‌కు చెందిన ఇస్లామిక్ రెసిస్టెన్స్ రెబల్ గ్రూప్ తామే అమెరికా విమానాన్ని కూల్చేసినట్లు ప్రకటించింది. ఈ గ్రూప్ ఇరాన్‌కు అనుకూలంగా పనిచేస్తోంది. ఆ సంస్థ అధికారిక టెలిగ్రామ్ ఛానెల్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. -మిగతా 2 లో

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

- ప్రశాంతంగా ముగిసాయన్న బోర్డు



2 లో

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు



- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ
- కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

గువాహటి,

అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝార్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ -మిగతా 2 లో

## నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

### అల్లూరు జిల్లా గిరిజనలతో నేడు పవన్ భేటీ

అమరావతి

మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. -మిగతా 2 లో

జనసేన

## దేశంలో గ్యాస్ కొరత లేదు

- ప్యానిక్ బుకింగ్స్ అవసరం లేదు
- కేంద్రప్రభుత్వం స్పష్టీకరణ


న్యూఢిల్లీ,

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎల్‌పీజీ కొరత ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఎలాంటి భయాందోళనలు వద్దని, 'ప్యానిక్ బుకింగ్' అవసరం లేదని తెలిపింది. సంక్షోభం లేదని వివరించింది. గృహావసరాల కోసం ఎలాంటి అంతరాయం లేకుండా పైపుల ద్వారా సహజ వాయివు , కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాకు భరోసా ఇచ్చింది. -మిగతా 2 లో



## పాకిస్తాన్ ఆర్మీ సెంటర్లపై ఆఫ్ఘన్ దాడులు..

### తీవ్రరూపం దాల్చిన సరిహద్దు వివాదం:



- ఒకరిపై ఒకరు బాంబుల వర్షం కురిపించుకుంటున్న పాక్, ఆఫ్ఘన్.
- పాకిస్తాన్ సైనిక కేంద్రాలపై ఆఫ్ఘన్ వైమానిక దాడులు: దెబ్బతిన్న ఆర్మీ స్థావరాలు!
- కోహట్ ఏరియాలోని వార్ కమాండ్ సెంటర్లే లక్ష్యంగా తాలిబన్ల దాడి.
- పాక్ గురువారం జరిపిన దాడులకు శుక్రవారమే బదులిచ్చిన ఆఫ్ఘనిస్తాన్.

న్యూఢిల్లీ

ఒకపక్క ఇరాన్- ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం తీవ్రంగా కొనసాగుతుంటే మరోపక్క పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ ఒకదానిపై ఒకటి దాడులు చేసుకుంటూనే ఉన్నాయి. ఇటీవల ఇరుదేశాల మధ్య మొదలైన యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గురువారం ఆఫ్ఘన్‌పై పాక్ దాడి చేస్తే.. శుక్రవారం పాకిస్తాన్‌పై ఆఫ్ఘన్ దాడి చేసింది. పాకిస్తాన్, ఖైబర్ -మిగతా 2 లో

## మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే

- ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం
- మూసీ నీటితో రైతులకు మేలు జరిగితే స్వాగతిస్తాం
- మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి
- పదేపదే బిజెపిని విమర్శించడం అపండి
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

హైదరాబాద్,

మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. -మిగతా 2 లో



## నేటి నుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

మొదటి తరువాయి

చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువు కోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లిష్ స్జబెక్టలలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు.

## కోమాలో ఇరాన్ కొత్త సుప్రీం లీడర్?

మొదటి తరువాయి

తెగిపోయాయి. కాలేయం, కడుపు కూడా చీలిపోయింది. ఆయన స్పష్టంగా కోమాలో ఉన్నారు' అని ఆ ఇరాన్ నేత అన్నట్లు పేర్కొంది. ఇరాన్ ఆరోగ్య మంత్రి, యుద్ధ గాయాలకు చికిత్స చేసిన అనుభవం ఉన్న సీనియర్ సర్జన్, అనుభవజ్ఞుడైన ట్రామా సర్జన్ మొహమ్మద్ రెజా జఫర్‌ఘండి పర్యవేక్షణలో మొజ్తబా ఖమేనీకి చికిత్స కొనసాగుతున్నట్లు వార్తా కథనంలో పేర్కొంది. కాగా, సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ నుంచి ప్రత్యక్ష ఆదేశాలు లేకుండానే ఇరాన్ నాయకత్వ నిర్మాణం యుద్ధాన్ని కొనసాగిస్తున్నట్లు ఆ నేత స్పష్టం చేశారని 'ది సన్' తెలిపింది. చురుకైన నాయకుడు లేకుండా కూడా ఇరాన్ సైనిక కార్యకలాపాలు కొనసాగే వ్యవస్థను అయతుల్లా అలీ ఖమేనీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. 'ఆయన తండ్రి ఒక వ్యవస్థను వదిలి వెళ్ళాడు. ఒక దెయ్యం నడిపేలా అది ఉంది. అందుకే ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ఇప్పటికీ ఎగురుతున్నాయి. యుద్ధం ఇంకా కొనసాగుతున్నది' అని ఆయన అన్నట్లు 'ది సన్' పేర్కొంది. అయితే 'ది సన్' వార్తా కథనంపై ఇరాన్ స్పందించలేదు. పైగా కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తొలి సందేశం పేరుతో గురువారం ఒక ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టీవీ ప్రసారం చేసింది. ఇరానియన్ల రక్తానికి ప్రతీకారం తీర్చుకుంటామని, హార్ముజ్ జలసంధిని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించినట్లుగా టీవీ వ్యాఖ్యాత దీనిని చదివి వినిపించారు.

## కూలిన అమెరికా రీఫ్యూయలింగ్ విమానం

మొదటి తరువాయి

శత్రువుల దాడి లేదా ఫ్రెండ్లీ ఫైర్‌లో ఇది కూలిపోలేదని వెల్లడించింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు ఇరాన్ మీడియా చెబుతోంది. కేసీ-135 స్ట్రాటోట్యాంకర్‌లో కనీసం ముగ్గురు సిబ్బంది ఉండాల్సి ఉంటుంది. వీరిలో పైలట్, కోపైలట్, ఆపరేటర్ ఉంటారు. వీరితోపాటు నేవిగేటర్, మిషన్ ఆధారంగా అదనపు సిబ్బందిని తరలిస్తుంటారు. ఇరాన్ యుద్ధంలో తీవ్రమైన పనిఒత్తిడి ఉన్న కార్యక్రమం విమానాలకు గాల్లో ఇంధనం నింపడమే. వందల సంఖ్యలో అమెరికా, ఇజ్రాయెల్ విమానాలు దాడులకు వెళుతుండటంతో ట్యాంకర్ విమానాల అవసరాలు గణనీయంగా పెరిగాయి.

# ముగిసిన ఇంటర్ పరీక్షలు

### ప్రశాంతంగా ముగిసాయన్న బోర్డు

**హైదరాబాద్,**

రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమైన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు పగడ్బందీ ఏర్పాట్లు చేయడంతో ప్రశాంతంగా ముగిశాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి వెల్లడించారు. నిరంతర నిఘా, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిఘాను పటిష్టంగా అమలు చేయడం, పరీక్ష కేంద్రాల తనిఖీల వల్ల మాల్ ప్రాక్టీస్ కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. గత ఏడాది 2025లో రాష్ట్రవ్యాప్తంగా 115 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదవగా ఈ యేడాది 54 మాత్రమే కేసులు నమోదయ్యానట్లు వివరించారు. స్టేట్ అబ్జర్వర్లు, హైపవర్ కమిటీ, జిల్లా పరీక్షల కమిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు 10,426 కేంద్రాలను సందర్శించారని పేర్కొన్నారు. గత ఏడాది కంటే 1,876 కేంద్రాలను అధికంగా సందర్శించారని వివరించారు.

## నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

మొదటి తరువాయి

శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించనున్నారు. తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం 'పీఎం జన్ మన్' (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలి నడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నిర్మాణం పూర్తయిన రహదారులను గిరిజనుల సమక్షంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పర్యటన చివరలో గిరిజనులతో కలిసి పవన్ కళ్యాణ్ మధ్యాహ్న భోజనం చేస్తారు. అధ్యక్షుడి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో జనసైనికులు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

మొదటి తరువాయి

ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్‌ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ



నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తమకు పొలిటికల్ డిఫరెన్స్ ఉండొచ్చు.. కానీ పొలిటికల్ పెరాలసిస్ లేదని కుండబద్దలు కొట్టారు. మూసీ పునరుజ్జీవనాన్ని బీఆర్‌ఎస్, బీజేపీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యతిరేకించడం కాదు.. ఎలా చేద్దామో సలహా ఇవ్వండంటూ ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలకు సీఎం రేవంత్ సూచించారు. మీ సలహాలు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ అభివృద్ధి జరగొద్దా? అని ఆయా పార్టీల నేతలకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా చురకలంటించారు. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టుల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్‌ఎస్ నాయకులపై మండిపడ్డారు. పాలసీలు, వర్కింగ్ స్టైల్ మార్చుకున్నామని చెప్పారు. కొద్దిమంది ముఖ్యమంత్రులే ప్రజలకు గుర్తున్నారని పేర్కొన్నారు. వారు వేసిన పునాదులే అలా గుర్తుంచుకునేలా చేశాయని చెప్పారు.

## మూసీ పేరిట రేవంత్ లూటిఫికేషన్‌కు వ్యతిరేకం

మొదటి తరువాయి

గోదావరి నీళ్లను తెచ్చి మూసీలో పోసి శుద్ధి చేయాలనీ ప్రణాళికలు వేశామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు చూస్తే తుగ్లన్ పాలన గుర్తుకు వస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నడిపిస్తే.. రేవంతు తన తుగ్లక్ పాలనతో అధోగతి పాలు చేస్తున్నడని దుయ్యబట్టారు. . ఒకసారి మూసీ సుందరీకరణ అంటడు, మరోసారి మూసీ ప్రక్షాళన అంటడు, ఇంకోసారి మూసీ పునరుజ్జీవం అంటడు. పూటకో పేరు మార్చుతూ, రోజుకో చోట ప్రజల ఇండ్లు కూల్చే హక్కు మీకు ఎవరు ఇచ్చారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన మీద చిత్తశుద్ధి ఉన్న వారెవరు మొదలు మొదలే పేదల ఇండ్ల మీద పడరు . వికారాబాద్ నుంచి ఇక్కడి వరకు మురుగు నీటిని ఆపకుండా ప్రక్షాళన ఎలా చేస్తవు ? అంటూ నిలదీశారు. ఖజానా ఖాళీ అంటూనే, లక్షా 50వేల కోట్లకు టెండర్ పెట్టాడని విమర్శించారు. మూసీని బాగు చేయలనే చిత్తశుద్ధి ఉంటే మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి అభిప్రాయాలు తీసుకోవాలని, ÷వ్ స్టార్ హోటల్లలో, నీ జూబ్లీ హిల్స్ ప్యాలెస్ లో ఏసీల్లో కూర్చొని కాగితాలు తిరగేస్తే ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. ఎలాంటి డీపీఆర్ , ప్రణాళిక లేకుండా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలను కూల్చుతూ, భయభ్రాంతులకు గురి చేయడం దారుణమని అన్నారు.

## మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే

మొదటి తరువాయి

మూసీ ప్రాజెక్ట్‌ను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు.. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్



ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శు భ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదన్నారు.

## పాకిస్తాన్ ఆర్మీ సెంటర్లపై ఆఫ్ఘన్ దాడులు..

మొదటి తరువాయి

పంక్తుంఖ్వాలోని ఆర్మీ కేంద్రాలపై శుక్రవారం వైమానిక దాడులు జరిపినట్లు ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడుల్లో పాకిస్తాన్‌కు ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని వెల్లడించింది. పాకిస్తాన్ జరిపిన దాడులకు ప్రతీకారంగానే ఈ దాడులు చేసినట్లు తెలిపింది. పాకిస్తాన్ గురువారం రాత్రి ఆఫ్ఘన్‌లోని కొన్ని స్థావరాలపై దాడి చేసింది. ఆఫ్ఘన్ తీవ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్లు పాక్ తెలిపింది. ఈ దాడుల్లో సాధారణ పౌరులు మరణించినట్లు ఆఫ్ఘన్ తెలిపింది. దీంతో తాము కోహట్ ఏరియాలోని పాకిస్తాన్‌కు చెందిన కీలక స్తావరాలపై దాడి చేశామని తెలిపింది. దురంద్ లైన్ వద్ద వార్ కమాండ్ సెంటర్, ఫోర్ట్ కమాండర్లే లక్ష్యంగా ఈ దాడి చేశామని చెప్పింది. దాడుల ద్వారా ఇక్కడి నివాస ప్రాంతాల్ని కూడా ధ్వంసం చేసినట్లు ఆఫ్ఘన్ వివరించింది. తీవ్రవాద సమస్య కారణంగా పాక్, ఆఫ్ఘన్ పరస్పర దాడులకు దిగుతున్నాయి. తమ దేశంలోకి ఆఫ్ఘనిస్తాన్ తీవ్రవాదుల్ని పంపి విధ్వంసం సృష్టిస్తోందని పాక్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణల్ని ఆఫ్ఘన్ నేతలు ఖండిస్తున్నారు. పాక్‌లోని భద్రతా వైఫల్యం వల్లే ఆ దేశంలో దాడులు జరుగుతున్నాయని తెలిపింది. రెండు దేశాల మధ్య ఉన్న 2,600 కిలోమీటర్ల పొడవైన దురంద్ లైన్ వెంబడి ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. బ్రిటీష్ కాలం నాడు ఏర్పర్చిన ఈ సరిహద్దును ఆఫ్ఘన్ అంగీకరించడం లేదు. ఇలాంటి అనేక అంశాల్లో ఇరు దేశాల మధ్య విబేధాలున్నాయి.

## దేశంలో గ్యాస్ కొరత లేదు

మొదటి తరువాయి

పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రులు, హాస్టల్స్‌కు ఎల్‌పీజీ సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. మార్చి 2026తో పోల్చుకుంటే దేశంలో ఎల్‌పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, అదనంగా రాష్ట్రాలకు 48,000 కిలోలీటర్ల (సుమారు 48 మిలియన్ లీటర్లు) కిరోసిన్ పంపిణీ చేశామని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లకు బొగ్గు సరఫరా చేయాలని కోల్ ఇండియాను ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మధ్యప్రాచ్యంలో యుద్ధానికి ముందు యావరేజ్‌గా 55.7 లక్షల బుకింగ్‌లు ఉంటే మార్చి 12 నాటికి అది 75.7 లక్షలకు పెరిగిందని, భయాల కారణంగానే బుకింగ్‌లు అనూహ్యంగా పెరిగాయని సుజాతా శర్మ తెలిపారు. ఎల్పీజీపై ఒత్తిడి తగ్గేందుకు పీఎన్‌జీ కనెక్షన్లకు మళ్లాలని ప్రజలను కోరారు. క్రూడాయిల్‌కు సంబంధించి 258 మిలియన్ మెట్రిక్ టన్నుల ర్గి÷ల్గ÷నింగ్ కెపాసిటీ మనకు ఉందని, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని కలిగి ఉన్నామని వివరించారు. ప్రధానమైన అర్బన్ సిటీలు, కేంద్రాల్లో కమర్షియల్ వినియోగదారుల ఆందోళన, సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కమర్షియల్ వినియోగదారులు స్థానిక సీజీడీ (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్) నెట్‌వర్క్ ప్రొవైడర్‌ను కానీ, సంబంధిత డీలర్‌ను కానీ సంప్రదించి పీఎన్‌జీ కనెక్షన్ పొందవచ్చని సూచించారు. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, బంక్‌లు ఖాళీ అయినట్టు 25,000 డిస్ట్రిబ్యూటర్లలో ఏ ఒక్కరి నుంచీ తమకు సమాచారం లేదని సుజాతా శర్మ తెలిపారు. వదంతులను విశ్వసించవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు.

# ఆల్ట్రాటెక్ కంపెనీ దుమ్ముతో బసంతనగర్ అతలాకుతలం

**పాలకుర్తి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాలకుర్తి మండలం బసంతనగర్‌లో ఆల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ నుండి వెలువడిన దుమ్ము, ధూళి గ్రామాన్ని కమ్మేసి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గురువారం రాత్రి ఒక్కసారిగా గ్రామమంతా దుమ్ముతో నిండిపోవడంతో ప్రజలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతూ భయాందోళనకు గురయ్యారు.వీధి దీపాల వెలుతురు ఉన్నా కూడా రోడ్లు కనబడక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని తట్టుకోలేక గ్రామ సర్పంచ్ పర్శవేణి శ్రీనివాస్ గ్రామస్థులతో కలిసి కంపెనీ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ, కంపెనీ నుండి వెలువడుతున్న దుమ్ము, ధూళి, కాలుష్యం కారణంగా బసంతనగర్‌తో పాటు పాలకుర్తి,




ఈశాల తక్కళ్లపల్లి, కొత్తపల్లి, రామారావుపల్లి గ్రామాల్లో ఇప్పటికే అనేక మంది క్యాన్సర్, శ్వాసకోశ, గుండె, చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చని చెట్లు తెల్లగా మారి ఆక్సిజన్ ఉత్పత్తి తగ్గిపోగా, పంట పొలాల్లో పోషకాలు తగ్గి దిగుబడి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆందోళనతో స్పందించిన కంపెనీ అధికారులు శుక్రవారం బసంతనగర్‌ను సందర్శించి, ఇలాంటి సంఘటన మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కంపెనీ హెచ్ఆర్ పార్థసారథి మాట్లాడుతూ, ఒక పైపు పగిలి దుమ్ము లీకై గ్రామమంతా వ్యాపించిందని, సమస్యను పరిష్కరించామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో పరీక్షా ప్యాడ్ల పంపిణీ



**పెద్దపల్లి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, స్కేల్‌లు, పెన్‌లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం పెర్క అవినాష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం 500 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ.2,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సబ్బు రాజకుమారి, హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థి నాయకులు బాలసాని క్రాంతి లెనిన్, వార్డు సభ్యులు మెట్టు రాజేందర్, పేరుక రాజేందర్, జునుపల శ్రీను, కనుకుంట్ల సత్తయ్య, సబ్బు సతీష్, తాటిపాముల నర్సయ్య, బైరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు



**హుస్నాబాద్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారుడబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో స్ప్రే, ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ చల్లడం, చెత్త విభజనపై అవగాహన కల్పించడం, డ్రై డే--ఫ్రై డే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ, పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే దోమలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. చెత్తను బయట పడవేయకుండా మున్సిపల్ వాహనాలకు వేరు చేసి అందించాలని కోరారు.4, 10వ వార్డుల్లో మినీ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరూ స్వచ్ఛతలో భాగస్వామ్యమై హుస్నాబాద్‌ను స్వచ్ఛ హుస్నాబాద్గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, బూరుగు లత, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, భూక్య సంపత్, సావుల మంజుల, వరప్రసాద్, కేశవేని రమేష్, బొల్లి శ్రీనివాస్, గాదెపాక రవీందర్, వాల సుప్రజ, బత్తుల స్వరూప, మున్సిపల్ అధికారులు, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు అవసరం



**నిజాంబాద్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 2027లో జరగబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. రాష్ట్ర రోడ్లు & భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి పంపిన ఈ లేఖలో, గోదావరి నది తీర ప్రాంతాల్లోని ఘాట్‌ల వద్ద సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లోని కందకుర్తి, పోచంపాడ్, తడపాకల్, వాల్గొండ వంటి ప్రధాన ఘాట్‌ల వద్ద కోట్లాది భక్తులు రానున్నారని, అందువల్ల మౌలిక సదుపాయాలు అత్యవసరమని ఎంపీ పేర్కొన్నారు.ఘాట్‌ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం, పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక సేవలు, విద్యుత్ సరఫరా, హైమాస్ట్ లైట్లు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, పార్కింగ్ ఏర్పాట్లు వంటి అంశాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులను మిషన్ మోడ్లో పూర్తి చేయాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# అమరుల 78వ వర్ధంతి సభను విజయవంతం చేయాలి






**హుస్నాబాద్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలోని గుట్టల్లో 1948 మార్చి 14న ఎన్‌కౌంటర్‌లో అమరులైన సిపిఐ నాయకులు అనభేరి ప్రభాకర్‌రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డి తదితర సాయుధ పోరాట యోధుల 78వ వర్ధంతి సభ శనివారం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అమరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించి, అనంతరం వారి సమాధుల వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించనున్నారు. అనంతరం సంస్మరణ సభ నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరుకానున్నారు. అలాగే సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణతో పాటు అమరుల కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, కూలీలు, అభ్యుదయ రచయితలు, మేధావులు పాల్గొననున్నారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ, అమరుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణ స్థలానికి వినతి



**పాలకుర్తి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పాలకుర్తి గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ పెద్దపల్లి తిరుమల అజిమల్లు శుక్రవారం ఎమ్మార్వో సునీతకు వినతి పత్రం సమర్పించారు.గ్రామానికి పంచాయతీ భవనం లేక మున్నూరు కాపు సంఘం భవనాన్ని అద్దెకు తీసుకుని పాలన కొనసాగిస్తున్నామని, పక్కా పంచాయతీ భవనం లేక అభివృద్ధి కూడా కుంటుపడుతోందని ఆయన పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలోని ప్రతి వీధిలో శానిటేషన్ నిర్వహించి, మురికికాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, అనారోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్య సిబ్బందితో ఎక్స్‌రేలు చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐదుబ్బ రామస్వామి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది బి. సునీత, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సమస్యలపై దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే విజయ రమణారావు




**పెద్దపల్లి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన బడ్జెట్ మరియు సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు.మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మున్సిపాలిటీ ఆదాయం--ఖర్చులు, పట్టణ అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై వివరాలు అందించారు. కౌన్సిలర్లు తమ అభిప్రాయాలను వెల్లడించారు.మున్సిపల్ చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ, అంత్యక్రియల ఖర్చులకు రూ.500 ఆమోదం కౌన్సిల్ ఏకగ్రీవంగా మద్దతు తెలిపిందని, పట్టణంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మత్తులు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను ప్రాధాన్యంగా అమలు చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, 36 వార్డుల్లో ప్రజలు నమ్మకంతో గెలిపించిన కౌన్సిలర్లు వార్డు సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. వేసవికాలం దృష్ట్యా త్రాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే బోర్లు వేయడం, ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు సూచించారు. తరువాత నూతన కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు.ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ ముస్తాక్ నాజ్, మేనేజర్ లింగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, అకౌంటెంట్ నాగవేణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు



**పాలకుర్తి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పాలకుర్తి మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నేటి నుండి ప్రారంభమవుతాయి. మండలంలో జయ్యారం, బసంతనగర్ ప్రభుత్వ పాఠశాలల్లో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.జయ్యారం కేంద్రంలో 125 మంది, బసంతనగర్ కేంద్రంలో 261 మంది, మొత్తం 386 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులు ఉదయం 8:30 లోపు హాల్ టికెట్‌తో పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని మండల విద్యాధికారి విమల సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రత కోసం 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు బసంతనగర్ ఎస్ఐ నూతి శ్రీధర్ వెల్లడించారు.

## మారుతీనగర్ ప్రజల సమస్యలపై స్పందించిన మేయర్



**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
36వ డివిజన్ మారుతీనగర్‌లో అజాద్ హిందూ యువసేన గల్లీలో మూడు సంవత్సరాలుగా మున్సిపల్ వాటర్‌లో డ్రైనేజీ నీళ్లు కలిసిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదు.ప్రస్తుత కార్పొరేటర్ తోట అనిల్ సమస్యను మేయర్ కొలగాని శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, మేయర్ వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలు మేయర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ తమ వాడ సమస్యను పరిష్కరించడంలో చూపిన స్పందనకు రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొంపెల్లి సాగర్, చింతల ప్రభాకర్, తిరుమని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్శకుర్తి సరస్వతి హై స్కూల్‌లో మార్షల్ ఆర్ట్స్ పోటీలు



**గంగాధర, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని సరస్వతి హై స్కూల్‌లో ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే పోటీ పరీక్షలు నిర్వహించారు.ఈ పోటీల్లో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల కరాటే శిక్షకుడు పుల్లూరి శ్రీనివాస్ శిక్షణలో, అకాడమీ చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత్ కుమార్ పర్యవేక్షణలో విద్యార్థులు వివిధ స్థాయి బెల్టులు, సర్టిఫికెట్లు సాధించారు.వసంత్ కుమార్‌తో పాటు గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్, ప్రిన్సిపాల్ మిట్టపల్లి మాధవి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## మాలల హక్కుల పరిరక్షణకై డిమాండ్

**హుస్నాబాద్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరె కిశోర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, వెన్నరాజులు పాల్గొన్నారు.మేడి అంజయ్య మాట్లాడుతూ ప్రమోషన్లలో అమలవుతున్న రోస్టర్ విధానం మాల విద్యార్థులు, ఉద్యోగులకు నష్టం కలిగిస్తోందని, ప్రభుత్వం వెంటనే పునర్ సమీక్షించాలని కోరారు. గతంలో జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాల్లో మాల అనే పేరు స్పష్టంగా లేకపోవడం సమస్యగా మారిందని, ఇప్పటికీ మీసేవలో మాల కులం వివరాలు కనిపించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా మీడియా అధ్యక్షుడు జాల శ్రీనివాస్, సైదాపూర్ నాయకుడు విరంగి సాయి, హుస్నాబాద్ జైభీమ్ సైనిక దళ్ అధ్యక్షుడు దుంద్రా సుమన్, మండల నాయకుడు సుంకే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతం చేయాలి



**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండ సంజయ్ కుమార్ తలపెట్టిన లికొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రలిను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 7 గంటలకు కరీంనగర్‌లోని శ్రీ శ్రీ మహాశక్తి ఆలయం నుండి పాదయాత్రగా బయలుదేరి, సాయంత్రం 5 గంటలకు కొండగట్టు అంజన్న స్వామికి మొక్కులు అప్పజెప్పనున్నారు.ఈ యాత్రలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సంక్షేమ రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్

**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎస్ ఆర్ ఆర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కళాశాల గేట్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్ మాట్లాడుతూ, సంక్షేమ రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా సంక్షేమ రంగానికి ఉన్నత స్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు. గత ఐదు నెలలుగా బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల హాస్టళ్ల నిర్వహణ కష్టంగా మారిందని, నాణ్యతలేని ఆహారం కారణంగా విద్యార్థులు




ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, పిఆర్సి ప్రకటించి పెండింగ్ డి ఏలు, బిల్లులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, సన్నీ, కళాశాల నాయకులు అక్షయ్, రమేష్, రాకేష్, రఘు, ఆదిత్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తపస్ కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం




**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ నగరంలోని మాధవ నిలయంలో తపస్ జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పూర్తి స్థాయి జిల్లా కమిటీని ప్రకటించారు.రాష్ట్ర అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ విద్యా కమిషన్ నివేదికలో ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువగా ఉన్నాయనే వ్యాఖ్యలు ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, నివేదికను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా కమిషన్ ప్రధాన ఉద్దేశ్యం విద్యా వ్యవస్థపై అధ్యయనం చేసి పాఠశాలల పరిస్థితులు, విద్యార్థుల అభివృద్ధి, ప్రమాణాల పెంపు, పురోగతిపై సూచనలు ఇవ్వడమేనని, ఉపాధ్యాయుల జీతాలపై ప్రతికూల వ్యాఖ్యలు చేయడం అనవసరమని అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేందుకు తపస్ కృషి చేస్తుందని, పిఆర్సి ప్రకటించి పెండింగ్ డి ఏలు, బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. టెట్ విషయంలో ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 2010 కంటే ముందు నియామకం పొందిన వారికి మినహాయింపు తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర నాయకులు, మండల కమిటీ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు




**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కరీంనగర్‌లో హరిత రసాయన శాస్త్రంపై జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగిసింది. ముగింపు సమావేశంలో శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ డి. సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని హరిత ఇంధనాల లభ్యత, వాటి అభివృద్ధిలో రసాయన శాస్త్రవేత్తల కృషి గురించి వివరించారు. పర్యావరణ సమస్యల పరిష్కారానికి ఇలాంటి సదస్సులు మరిన్ని జరగాలని సూచించారు.ప్రత్యేక ఆహ్వానితుడిగా టీజీ సీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్య సమస్యల నేపథ్యంలో ఇలాంటి సదస్సులు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఎల్ఐసి కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం ఎల్ఐసి కూడా తమ వంతు పాత్ర పోషిస్తుందని, కలుషిత వాతావరణం కారణంగా ప్రజల్లో వ్యాధులు పెరుగుతున్నాయని, జీవిత బీమా ద్వారా కుటుంబ వ్యవస్థలు నిరాఘాటంగా కొనసాగేందుకు సహకరిస్తామని తెలిపారు.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సదస్సుల ద్వారా శాస్త్ర విజ్ఞానం, పరిశోధనలపై మరింత అవగాహన పొందుతారని అన్నారు.సదస్సు కన్వీనర్ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్. మొగిలి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త కలెక్టరేట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ కొత్త కలెక్టరేట్ పనులను సత్వరమే పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌ను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యాప్‌ను పరిశీలించి, మిగిలిపోయిన పనులపై అధికారులను ప్రశ్నించారు. ఫినిషింగ్ పనులు, ప్రధాన గేటు నిర్మాణం, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ పనులు, నీటి సరఫరా పైపులైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి అంతస్తులో ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉంచకుండా ప్రత్యేక పర్యవేక్షణ జరిపి కలెక్టరేట్ ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, ఎలక్ట్రికల్ ఈఈ కమలేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి



**హుస్నాబాద్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లను ఎంఈఓ బండారి మనీలా పరిశీలించారు.విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు వంటి సౌకర్యాలను కల్పించి ఎలాంటి అసౌకర్యం లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు మండలంలోని అన్ని సెంటర్లలో ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ బండారి మనీలా, చీఫ్ సూపరింటెండెంట్ కే. వాసుదేవా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ ఎల్. శైలజ రెడ్డి, వెంకట రమణరెడ్డి పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఏఎల్ఎంఎస్సి సమావేశం



**మానకొండూర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ శైలజ రాణి ఆధ్వర్యంలో ఏఎల్ఎంఎస్సి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్ ముఖ్య అతిథులుగా హాజరై తల్లులు, గర్భిణీ స్త్రీలకు పాలు, గుడ్లు, బాలామృతం వంటి పౌష్టికాహారం ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీని ఏర్పాటు చేసి, చైర్మన్‌గా సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, కన్వీనర్‌గా అంగన్వాడీ టీచర్ శైలజ రాణి, సభ్యులుగా గుండేటి అంజలి, బండారి అఖిల, పూన్నం అంజలి, కంది మౌనిక, రమాదేవి, చావన్ లాల్, చుక్క హర్షిత, వీర్ల స్రవంతి, కన్నవేణి లక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు. ప్రతి నెలా సమావేశం నిర్వహించి తల్లులు, పిల్లలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ ద్వారా అందించే పోషకాహారం ప్రతి లబ్ధిదారునికి సక్రమంగా అందేలా పర్యవేక్షణ చేస్తామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీర్ల కోటేశ్వర్, పాదం సందీప్, స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి, సత్యనారాయణ రెడ్డి, గర్భిణీ స్త్రీలు, అంగన్వాడీ పిల్లలు పాల్గొన్నారు.

# నూతన సాగు విధాన సాంకేతికపై రైతులకు అవగాహన సదస్సు






**పాలకుర్తి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి రైతు వేదికలో ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు నూతన సాగు విధాన సాంకేతికాలపై అవగాహన సదస్సు జరిగింది. కేవికే రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తల బృందం రైతులకు విత్తనాలు, ఎరువుల సరైన వినియోగం, నీటి నిర్వహణ, పంటల బీమా, మార్కెటింగ్ సౌకర్యాలపై వివరించారు. పెస్టిసైడ్ టాలిరంట్ హెచ్‌టిఎం పత్తి సాగు వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేశారు. భూసార పరీక్ష కార్డు ఆధారంగా రసాయన ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను వివరించారు. సదస్సు అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేసిన పిఎం కిసాన్ 22వ విడత నిధుల ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షించారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు సంబంధించిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి. శశిధర్, బండి ప్రమోద్ కుమార్, ఈశాల తక్కలపల్లి సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, కేవికే శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్, వై. వెంకన్న, వినోద్ మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో రఘువీర్ సింగ్



**పెద్దపల్లి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ జూలపల్లి మండలంలోని కీచులాటపల్లి, కాచాపూర్ గ్రామాల్లో జరిగిన పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. కుల సంఘ పెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆయన బోనమెత్తి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రఘువీర్ సింగ్‌ను శాలువాతో సన్మానించారు. కీచులాటపల్లి గ్రామ సర్పంచ్ మెండ తిరుపతి, ఉప సర్పంచ్ కొమ్మ మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు మెండ ఓదెలు, కాచాపూర్ ఉప సర్పంచ్ దాడి మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు నారగోని శంకరయ్యతో పాటు దాడి చిన్న కొంరయ్య, మారం కొంరయ్య, ఆవుల లస్మయ్య, కొమ్మ స్వామి, మెండ శ్రీకాంత్, వేల్పుల పోశాలు, మారం రాజయ్య, దాడి మురళి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాద యాత్రకు ఏర్పాట్లు పూర్తి






**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరగనున్న లికొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రలికు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 14న శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ మహాశక్తి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడి నుండి కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరనున్నారు. సుమారు 40 కి.మీ దూరాన్ని 8 గంటల్లో పూర్తి చేయాలని బండి సంజయ్ ప్రణాళిక చేశారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులకు ఇబ్బంది లేకుండా తాగునీరు, మజ్జిగ, పులిహోర వంటి సౌకర్యాలను స్వచ్ఛంద సంస్థలు, భక్త మండళ్లు అందించనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు కూడా యాత్రలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాయి. కరీంనగర్ నుండి కొండగట్టు వరకు అడుగడుగునా మంగళహారతులు, పూల జల్లులు, వీరతిలకాలు, అలంకరణలతో స్వాగతం పలికేందుకు స్థానిక నేతలు, మహిళలు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. యాత్రలో 10వ తరగతి పరీక్షలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్రమశిక్షణతో నడవాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా భక్తి పాటలు, డప్పులు, డీజే సౌండ్లతో యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో బీజేపీ సీనియర్ నేత గంగిడి మనోహర్ రెడ్డి, ఇంఛార్జి భండారి శాంతికుమార్, గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. మానకొండూర్ మండల కేంద్రంలో కూడా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జిల్లాలో గ్యాస్ సరఫరా సమీక్ష

## - కొరత లేదని కలెక్టర్ స్పష్టం




**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. సరిపడా నిల్వలు ఉన్నాయని, యధావిధిగా సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, సివిల్ సప్లై, రవాణా, విద్య, ఆరోగ్య శాఖల అధికారులతో గ్యాస్ సరఫరాపై సమీక్ష నిర్వహించారు. హాస్టల్స్, గురుకులాలు, ఆసుపత్రుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే కమర్షియల్‌గా వాడుతున్న 39 డొమెస్టిక్ సిలిండర్లను అధికారులు సీజ్ చేసి, 15 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కోసం డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా, సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్‌గా 12 మంది అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారని చెప్పారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తితే ప్రజలు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9154249727లో సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగారావు, డిసిపి వెంకటరమణ, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మ రాధాకిషన్, హరికృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు బండి సంజయ్ శుభాకాంక్షలు



**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా రాసి ఉత్తీర్ణులు కావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా పరీక్ష రాయనున్న 5,17,727 మంది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సమయానికి ముందే, కనీసం అరగంట ముందుగానే వెళ్లాలని సూచించారు. విద్యార్థుల చదువుపై ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని తాను గతంలో పేద విద్యార్థులకు సుమారు 20 వేల సైకిళ్లు ఉచితంగా అందించానని, పరీక్ష ఫీజులు కూడా చెల్లించానని గుర్తు చేశారు. దీంతో తల్లిదండ్రుల ఆర్థిక భారం తగ్గిందని తెలిపారు. పరీక్షల సమయంలో అనవసర ఆందోళనకు గురి కాకుండా, ఇప్పటివరకు చదివిన సబ్జెక్టులను పునశ్చరణ చేసుకొని ధైర్యంగా రాయాలని సూచించారు. గతేడాది కరీంనగర్ జిల్లా ఉత్తీర్ణతలో ఆరో స్థానంలో, సిరిసిల్ల జిల్లా ఐదవ స్థానంలో నిలిచిందని, ఈసారి తప్పకుండా మొదటి రెండు స్థానాల్లో నిలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాను చేపడుతున్న కొండగట్టు అంజన్న పాదయాత్ర కారణంగా విద్యార్థులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు, మంచినీళ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని, తల్లిదండ్రులు పిల్లలను సురక్షితంగా పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లి తిరిగి ఇంటికి చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి విద్యార్థి శతశాతం ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఘనంగా కవితక్క జన్మదిన వేడుకలు

**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు కరీంనగర్‌లో ఘనంగా జరిగాయి. ముందుగా మార్కెట్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కవిత పేరుతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు రమేష్ ఆధ్వర్యంలో పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. తెలంగాణ చౌక్‌లో జిల్లా సీనియర్ నాయకుడు రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్, స్వీట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అక్కం శివరాణి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ వృద్ధాశ్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు బసవేణి రాజేందర్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ జరిగింది.



స్పదంన వృద్ధుల అనాథ ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, గుండేటి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, సామాజిక తెలంగాణ లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ పోరాడుతున్న కవితక్క జన్మదిన వేడుకలను ప్రజల మధ్య జరపడం సంతోషకరం. వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరగడంలో కవితక్క చేసిన కృషి ఘనతనిదే అని అన్నారు. జిల్లా జాగృతి నాయకులు చంటి శ్రీనివాస్, గాలిపల్లి రత్నాకర్ చారి, జంగ అపర్ణ, పిన్నింటి సంగీత రెడ్డి, గర్శకుర్తి విద్యాసాగర్, ఎండి సల్మ, పొన్నం శిరిష, అంజలి, పుసాల పవన్, లంక మనోజ్, మహమ్మద్ హుస్సేన్, ఎండి యాకుబ్, రంగరవేణి అకాష్, హుస్నాబాద్ రాజ్ కుమార్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసు ఛేదన

**-- ఐదుగురు అరెస్ట్**

**తిమ్మాపూర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: తిమ్మాపూర్ మండలంలో సంచలనం సృష్టించిన ఆర్‌ఎంపి వైద్యుడిపై దాడి, చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ నేరానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి కారు, బంగారు గొలుసు, నగదు స్వాధీనం చేసుకున్నారు. గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన తమ్మనవేని కొమురయ్య (56) ఆర్‌ఎంపి వైద్యుడిగా పనిచేస్తున్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి, అద్దెకు తీసుకున్న ఎర్టిగా కారు డ్యామేజీకి రూ. 40,000 చెల్లించాల్సి రావడంతో దొంగతనానికి పథకం వేశారు. మార్చి 11న రాత్రి 11:30 గంటలకు నేదునూర్ శివారులో కొమురయ్యను అడ్డుకుని, కళ్ళలో కారం చల్లి, మెడలోని ఒక తులం బంగారు గొలుసు, రూ. 1,000 నగదు దోచుకుని పరారయ్యారు. సిపి




ఆదేశాల మేరకు ఏసిపి కరీంనగర్ రూరల్ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సి.ఐ. సదన్ కుమార్, ఎస్.ఐ. అన్వర్, సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. మార్చి 13 ఉదయం ఇందిరానగర్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీల్లో అనుమానాస్పదంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారును ఆపగా, ఐదుగురు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించడంతో పాటు, కోహెడ మండలంలో కరెంటు మోటారు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. అరెస్టయిన వారు పెనుగొండ అబినెజర్ (19), గుండ్లపల్లి పంబాల నాగరాజు (19), గుండ్లపల్లి గుజ్జేటి మధువర్ధన్ (19), పెద్దపల్లి జిల్లా బొట్లవనపర్తి మాచర్ల రామ్ చరణ్ గౌడ్ (19), నుస్తులాపూర్‌కు చెందిన మరో బాల నిందితుడు. స్వాధీనం చేసుకున్న వస్తువుల్లో స్విఫ్ట్ డిజైర్ కారు (టీఎ 08-జుఖీ-3389), ఒక తులం బంగారు గొలుసు (విలువ రూ. 1,00,000), నాలుగు మొబైల్ ఫోన్లు, రూ. 1,000 నగదు ఉన్నాయి. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఏసిపి విజయ్ కుమార్, సి.ఐ. సదన్ కుమార్, ఎస్.ఐ. అన్వర్, కానిస్టేబుళ్లు రాఘవ, ఆకాష్, అనిల్ కుమార్‌లను సిపి ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా 'ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్' ఆవిర్భావ వేడుకలు

-శతాబ్ది వసంతంలోకి అడుగుపెట్టిన బాబాసాహెబ్ సామాజిక విప్లవ సైన్యం.
-కొండమల్లేపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నీలి జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి.

**దేవరకొండ మార్చి 13. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్వయంగా స్థాపించిన ప్రతిష్టాత్మక సామాజిక విప్లవ సైన్యం 'ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్' ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం నల్గొండ జిల్లాలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి దళం యొక్క నీలి జెండాను ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి మాట్లాడుతూ, 1927 మార్చి 13న బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆత్మగౌరవ రక్షణ



కోసం, దేశంలో సామాజిక సమానత్వం సాధించడం కోసం ఈ క్రమశిక్షణతో కూడిన దళాన్ని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అంటరానితనం, కుల వివక్ష లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా అప్పట్లోనే అంబేద్కర్ యువతను ఒక తాటిపైకి తెచ్చారని ఆయన కొనియాడారు. నేటితో ఈ చారిత్రాత్మక సంస్థ విజయవంతంగా 99 ఏళ్లు పూర్తి చేసుకుని, 100వ సంవత్సరంలోకి (శతాబ్ది వసంతం) అడుగుపెడుతుండటం అణగారిన వర్గాల అందరికీ గర్వకారణమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రూపొందించిన ఈ దళం శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో, గ్రామాల్లో అంబేద్కర్ వాదులు, బహుజన మేధావులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఒక క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా పని చేయాలని, రాజ్యాంగ విలువల రక్షణకు నడుం బిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్, దేవరకొండ మాజీ అధ్యక్షులు అడెపు సతీష్, నియోజకవర్గ సభ్యులు గద్దల చంటి, చందంపేట అధ్యక్షులు సింగం హన్మంతు తమ గళాన్ని వినిపించారు. వీరితో పాటు ఏఐఎస్ ఎస్ డి సభ్యులు సతేరసాల ఏడుకొండల్, ఎనికా రేవంత్, చేపూరి అరుణ్, వెలుగు పవన్ కళ్యాణ్ మరియు పలువురు అంబేద్కర్ వాదులు, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు.

# తూప్రాన్‌లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం

**తూప్రాన్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 16 వార్డుల్లో నీటి నిల్వలను తొలగించడం, పరిసరాల శుభ్రత, డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ



సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నోడల్ అధికారి విశ్వనాథ్‌రాజ్, వార్డు కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పలు వార్డులను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించిన నోడల్ అధికారి, అమలు విధానాన్ని ప్రశంసిస్తూ మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందిని అభినందించారు. అనంతరం పట్టణ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాలని సూచించారు.

# ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై వినూత్న శిక్ష

**కరీంనగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తికి కోర్టు వినూత్న శిక్ష ఖరారు చేసింది. జరిమానా చెల్లించలేకపోవడంతో, నిందితుడు 7 రోజుల పాటు పోలీసుల పర్యవేక్షణలో సామాజిక సేవ



చేయాలని కోర్టు ఆదేశించింది. మంకమ్మతోటకు చెందిన టి. శేకర్ అలియాస్ శ్రీకాంత్ (55), తండ్రి రాజయ్య, గతంలో కూడా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలింది. ఈ కేసును కరీంనగర్ II స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్, శ్రీమతి డాక్టర్ ఈదుల లక్ష్మి విచారించారు. విచారణ అనంతరం రూ. 6,000 జరిమానా విధించారు. అయితే, నిందితుడు జరిమానా చెల్లించలేకపోవడంతో మార్చి 13 నుండి 19 వరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సామాజిక సేవ చేయాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ హెచ్చరిక: ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరి భద్రత కోసం రూపొందించబడ్డాయి. వాటిని అతిక్రమిస్తే జరిమానాలు మాత్రమే కాకుండా కోర్టు ద్వారా ఇటువంటి కఠిన శిక్షలు తప్పవు అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: చింతపల్లి శ్రీనివాస్ గౌడ్




**దేవరకొండ, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజిక వేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్‌ను దేవరకొండ పోలీసులు శుక్రవారం ఉదయం 7 గంటలకు ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు. హనుమాన్‌నగర్‌లో ఆయన నివాసంలోనే పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై ఇందిరా పార్క్ వద్ద జరగనున్న ధర్నాలో పాల్గొనకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు. ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి యువతకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.

# హెల్మెట్‌లు ధరించి ప్రాణాలను కాపాడుకుందాం : విష్ణువర్ధన్ రెడ్డి




**షాద్‌నగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా తెలంగాణ డయాగ్నోస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, ఏసీపీ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రమాదాల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మోటార్‌సైకిల్‌పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్‌లు ధరించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయి. పోలీస్ శాఖ ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. అలాగే రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. "ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తదానం ప్రాణదాయకం అవుతుంది. రక్తదానం చేసిన వారు నిజమైన ప్రాణరక్షకులు" అని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాగ్ రెడ్డి, అరవింద్, యువసత్త లక్ష్మణ్, పోతుల శ్రీకాంత్, అనిల్‌కుమార్ గౌడ్, శ్రవణ్‌కుమార్, చెవుల బాస్కర్, దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**వంగూరు, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల పరిధిలోని డిండి చింతపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతపల్లి సర్పంచ్ రామ్ భీష్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి పాఠాలు బోధిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ వివిధ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు సర్పంచ్ రామ్ భీష్మ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో తాలూకా స్థాయి సమావేశం



**కొల్లాపూర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలమూరు రెడ్డి సేవా సమితి కొల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో తాలూకా స్థాయి రెడ్డి సంఘం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మార్చి 15వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు రెడ్డి సోదరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కొత్త కమిటీ ఎన్నికకు రెడ్డి సోదరులు తప్పనిసరిగా హాజరై తమ ఉనికిని చాటడంతో పాటు సంఘ బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాల కోసం గౌరవ అధ్యక్షులు రేమద్దుల ఎద్దుల ప్రతాపరెడ్డిని సంప్రదించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని స్పష్టం చేసిన కలెక్టర్




**రంగారెడ్డి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిందని జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లాలో గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్పష్టం చేశారు. అమెరికా--ఇరాన్ యుద్ధం నేపథ్యంలో చమురు, గ్యాస్ కొరత వస్తుందని వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంతకు ముందు గ్యాస్ బుక్ చేసినట్లే ఇప్పటికీ సరఫరా జరుగుతుందని, ఎలాంటి జాప్యం ఉండదని తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ఆసుపత్రులు, విద్యాసంస్థల వసతి గృహాలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలకు కూడా ఎలాంటి కొరత లేదని కలెక్టర్ నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని, గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతోందని ఆయన భరోసా ఇచ్చారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

- మాజీ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్



**ఎలిగేడు, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక కీలక దశ అని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని హైకోర్టు అడ్వకేట్, ఎలిగేడు మాజీ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ సూచించారు. నేటి నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భయాందోళన చెందకుండా చదివిన పాఠాలను పునరావృతం చేసుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి నిర్ణయం ప్రజల ప్రయోజనం కోసం





-ప్రతి అడుగు దేవరకొండ అభివృద్ధి కోసం.
-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .






**దేవరకొండ మార్చి 13. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
చందంపేట మండలంలోని మూర్పునూతల, బండమీది తండాలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.

మూర్పునుంతల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొన్నారు .చందంపేట మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో 85.50 లక్షల రూపాయల వ్యయంతో పిఎం శ్రీ పథకం తోనిర్మించిన అదనపు తరగతి గదులు మరియు సైన్స్ ప్రయోగశాల ఉ మరమ్మత్తుల పనులను ప్రారంభించారు. మానవత్ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గ్రామ మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.


గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని అన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు ఉండేలా సీసీ రోడ్లు నిర్మించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు..అలాగే గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, మానవత్ తండాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కుల,మత,పేద, ధనిక భేదాలు లేని సమానత్వ భావన చిన్ననాటి నుంచే పిల్లల్లో పెంపొందాలన్న లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నాం.
ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద ప్రజల సొంత కలలను నెరవేరుస్తునందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వం పై చూపిస్తున్న ఆదరణకు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా చాలా గర్వ పడుతున్నాను అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుంచి నేటి వరకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక పథకాలు పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజా పాలన అందిస్తుంది అని అన్నారు.
మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నది. మహిళల ఆర్థిక సాధికారత, సంక్షేమం, సామాజిక చేయూత, భద్రత, ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, ఆరోగ్య పరిరక్షణ కల్పిస్తూ అతివలకు అడుగడుగునా అండగా నిలుస్తున్నది. భవిష్యత్తు తెలంగాణకు బలమైన మానవ వనరులే పునాది. అందుకే ఉచిత విద్య, ఉచిత వైద్యం. ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, అధికరులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం



**ఎలిగేడు, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు శిక్షణ ఇచ్చి వారి విధులు, బాధ్యతలను గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం వార్డు సభ్యులు, సర్పంచ్‌లు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీవో కిరణ్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ట్రైనర్లు సురేష్, శివ, సాగర్, రణధీర్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి




**ఎలిగేడు, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంఈఓ నరేంద్ర చారి తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటలలోపు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్‌తో పాటు కంపాస్ బాక్స్, పెన్, పెన్సిల్, ఎరైజర్‌లు తీసుకుని తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు పరీక్ష కేంద్రంలో అనుమతించబడవని ఆయన స్పష్టం చేశారు. సుల్తాన్‌పూర్, ఎలిగేడు, దూళికట్ట పాఠశాలలకు చెందిన 40 మంది బాలురు, 26 మంది బాలికలు ఈ పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. ఏప్రిల్ 13వ తేదీతో పదవ తరగతి పరీక్షలు ముగుస్తాయని పేర్కొన్నారు.

## నిజాయితీకి మారుపేరు అయిన మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు కన్నుమూత



**ఇబ్రహింపట్నం, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు (91) శుక్రవారం కన్నుమూశారు. 1989, 1994లో సీపీఎం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన నిజాయితీకి మారుపేరుగా ప్రజల్లో విశేష గుర్తింపు పొందారు. ఉదయం నిద్రలేచి మొఖం కడుక్కున్న అనంతరం నలతగా అనిపించడంతో మళ్లీ పడుకున్న ఆయన గుండెపోటుతో నిద్రలోనే ప్రాణాలు విడిచారు. ఆయన మృతి వార్త తెలిసి ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ నేతలు ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, "నేటి రాజకీయాలకు రాములు ఆదర్శప్రాయుడు. ఎలాంటి ఆస్తులు, అంతస్తులు లేకుండా ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌తోనే జీవనం సాగించారు. అనేక ఉద్యమాల్లో పాల్గొని ప్రజల కోసం పోరాడిన ఆయన రాష్ట్రంలో ఆదర్శమైన ఎమ్మెల్యేలలో ఒకరు" అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు యొక్క భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర డీజీపీ బత్తుల శివధర్ రెడ్డి

## పదోవ తరగతి విద్యార్థులకు పోలీసుల శుభాకాంక్షలు



**కరీంనగర్ రూరల్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేపటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా రాయాలని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే కీలక దశ అని పేర్కొంటూ ఎలాంటి భయం లేదా ఆందోళనకు లోను కాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి తన ప్రతిభను చాటుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందించిన మార్గదర్శకత్వాన్ని గుర్తుంచుకొని సమయపాలన, క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని అన్నారు.ప్రతి విద్యార్థి ఉదయమే మేల్కొని ఆ రోజు పరీక్షకు సంబంధించిన సబ్జెక్టును పునశ్చరణ చేసుకోవాలని, సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ప్రశ్నపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి ప్రతి ప్రశ్నకు వివరంగా జవాబులు రాయాలని, చివర్లో సమాధానాలను మరోసారి పరిశీలించి తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు.పరీక్షల సమయంలో భయం లేకుండా ధైర్యంగా రాయాలని, ప్రతి విద్యార్థి విజయవంతంగా పరీక్షలు పూర్తి చేసి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరుతూ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులను ఖండించిన దారమోని గణేష్




**కల్వకుర్తి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేసిన ఘటనను టిఆర్ఎస్ పార్టీ నాయకులు దారమోని గణేష్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడుగుజాడల్లో అధికారులు పనిచేస్తున్నారు. నిరుద్యోగ జేఏసీ పిలుపునిచ్చిన చలో హైదరాబాద్ కార్యాలయ ముట్టడి నేపథ్యంలో కల్వకుర్తి బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని విమర్శించారు.నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యాయని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు నక్క ప్రదీప్, బుశిపాకుల రామకృష్ణ, బండి నారాయణమూర్తి, జోగు విష్ణు ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## జెపి నగర్ గురుకుల పాఠశాలల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఆకస్మిక తనిఖీలు



**కల్వకుర్తి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జెపి నగర్ గురుకుల విద్యాలయంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యురాలు శారద శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, వంటగది, ఆహార తయారీకి ఉపయోగిస్తున్న సరుకులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఆహార నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆరోగ్య పరిరక్షణ చర్యలు, వైద్య పరీక్షల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కౌమారదశలో సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని, మెనూ ప్రకారం తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. అదేవిధంగా నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, వంటగది శుభ్రత లోపాలపై అసహనం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే మాతృమూర్తి జి.మంగమ్మకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**కద్తాల్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జి.జైపాల్ యాదవ్ మాతృమూర్తి జి.మంగమ్మ పదవ రోజు కార్యక్రమాన్ని కద్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు హాజరై మంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు పరమేష్, అర్జున్‌రావు, నాయకులు గంప శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ, గోపాల్, సురేందర్‌రెడ్డి, పి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం : దొనాధుల మహేష్



**కద్తాల్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం కిసాన్ 22వ విడత నిధులను రైతుల ఖాతాల్లో రూ.2 వేల రూపాయల చొప్పున జమ చేసిన సందర్భంగా కద్తాల్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు.బీజేపీ మండల అధ్యక్షుడు దొనాధుల మహేష్ మాట్లాడుతూ, "నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి ప్రతి సంవత్సరం రూ.6 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తూ రైతు బాంధవుడిగా నిలుస్తోంది. కానీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు భరోసా డబ్బులు ఇవ్వకుండా, ఒక్కో రైతుకు ఎకరాకు రూ.45 వేల రూపాయలు బాకీ పడేలా చేసింది" అని విమర్శించారు.అలాగే, "కేంద్రం ప్రవేశపెట్టిన పీఎం ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలి. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి రైతులకు న్యాయం చేయాలి. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం. రైతుల సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం" అని మహేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిలాల్ నాయక్, బీజేవైఎం రాష్ట్ర ప్రతినిధి భగీరథ, మండల ప్రధాన కార్యదర్శి పొగాకు వెంకటేష్, కిసాన్ మోర్చా నాయకులు కర్ణాకర్ రెడ్డి, ప్రేమ్ నాయక్, సిద్దిగారి కుమార్, లక్ష్మణ్ నాయక్, బొల్గాం నరేష్ గౌడ్, సురేష్ నాయక్, అశోక్, రాములు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## "గ్యాస్ కొరత... తిరిగి కట్టెల పొయ్యి రోజులకా?"





యుద్ధ ప్రభావం ప్రపంచం మొత్తం తిరిగి వంటగదిలోకి చేరినట్లుగా కనిపిస్తోంది. మనం ప్రతిరోజూ ఉపయోగించే నిత్యావసర వంటగ్యాస్ సరైన సమయానికి లభించక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హోటళ్లు, హాస్టళ్లు, క్యాంటీన్లు అనేక చోట్ల పూర్తిగా మూతపడుతున్నాయి లేదా కొన్ని వంటకాలకే పరిమితం అవుతున్నాయి. బడి పిల్లలు, కాలేజీ హాస్టళ్లలో ఉండే విద్యార్థుల మధ్యాహ్న భోజన కార్యక్రమం కూడా ఈ సమస్యల వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటోంది. వంటగ్యాస్ కోసం ప్రజలు అక్కడికక్కడ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు.ఎల్పీజీ+ ఇంధనంతో నడిచే ఆటోలు, బస్సులు ,కార్లు మరియు ఇతర వాహనాలు కూడా గ్యాస్ కోసం ఎంతో సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇబ్బందులు చూపించే ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా కనిపిస్తున్నాయి.

హోటళ్లలో ఇప్పటికే ఉన్న ధరల కంటే దాదాపు ఇరవై శాతం వరకు అదనపు చార్జీలు వసూలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. బెంగళూరు, చెన్నై వంటి పెద్ద నగరాల్లో రోజువారీ ధరలకంటే కొన్ని చోట్ల రెట్టింపు ధరలు కూడా వసూలు చేస్తున్నారని సమాచారం. దీనివల్ల సాధారణ ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది.ఈ పరిస్థితి కొనసాగితే సాధారణ ప్రజల జీవనం మరింత కష్టమయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మధ్యతరగతి మరియు పేద వర్గాలపై దీని ప్రభావం ఎక్కువగా పడుతోంది. నిత్యావసర సరుకుల ధరలు పెరగడం, వంటగ్యాస్ కొరత, రవాణా ఖర్చులు పెరగడం వల్ల మొత్తం జీవన వ్యయం రోజురోజుకూ పెరుగుతోంది. ఇది కేవలం ఒక సరఫరా సమస్య మాత్రమే కాకుండా ప్రజల రోజువారి జీవితాన్ని ప్రభావితం చేసే సామాజిక మరియు ఆర్థిక సమస్యగా మారుతోంది.ఇలాంటి పరిస్థితుల్లో హోటల్ యజమానులు, వ్యాపారులు కూడా ప్రజల పరిస్థితిని అర్థం చేసుకుని బాధ్యతతో వ్యవహరించాలి. గ్యాస్ కొరత కారణంగా తాత్కాలికంగా ధరలు పెంచినా, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన వెంటనే వాటిని తగ్గించి ప్రజలపై ఉన్న భారం తగ్గించాలి. లేదంటే ఇది దోపిడీగా మారే ప్రమాదం ఉంది.కొన్ని చోట్ల గ్యాస్ సమృద్ధిగా ఉన్నప్పటికీ కృత్రిమంగా కొరత ఉన్నట్లు చూపిస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.


ప్రభుత్వం కూడా ఈ పరిస్థితిని గమనించి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం, నిల్వలను పెంచడం, ధరల నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే అక్రమంగా అధిక ధరలు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలి.ఇక మరికొన్ని ప్రాంతాల్లో గ్యాస్ కొరత కారణంగా ప్రజలు తిరిగి పాత రోజులను గుర్తు చేసుకుంటూ కట్టెల పొయ్యిలను ఉపయోగించడం ప్రారంభిస్తున్నారు. చాలా మందికి ఇది పాతకాలాన్ని తలపించే పరిస్థితిగా మారింది. కొందరు దీనిని తప్పనిసరి పరిస్థితిగా భావిస్తే, మరికొందరు "కట్టెల పొయ్యే మళ్లీ సరైన మార్గం కావచ్చు" అంటూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.చివరగా, ఈ సమస్య కేవలం ప్రభుత్వం లేదా వ్యాపారుల బాధ్యత మాత్రమే కాదు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఆలోచించి అవసరమైనంత మాత్రమే వినియోగిస్తూ పరస్పరం సహకరించాలి. అప్పుడు మాత్రమే ఈ సంక్షోభాన్ని మనం కలిసి ఎదుర్కొని బయటపడగలం.

**నర్ల మహేష్ (న్యాయ విద్యార్థి)**
**9948408708**



# అట్టుడుకుతున్న పశ్చిమాసియా

### ప్రపంచ శాంతికి పెరుగుతున్న సవాలు



పశ్చిమాసియా మరోసారి యుద్ధ మబ్బులతో కమ్ముకుంది. ప్రపంచ రాజకీయాల్లో కీలకమైన ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు కేవలం స్థానిక దేశాలకే పరిమితం కావడం లేదు; ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా కుదిపే స్థాయికి చేరుతున్నాయి. ముఖ్యంగా ఇంధన వనరులపై ఆధారపడిన అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది తీవ్రమైన సవాలుగా మారే ప్రమాదం కనిపిస్తోంది. అంతర్జాతీయ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న ఈ సమయంలో పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

**ఉద్రిక్తతల వెనుక అసలు కారణం**

పశ్చిమాసియాలో ఆధిపత్య పోరు గత కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఒకవైపు ×తీ్ఘుఅ తన అణు సామర్థ్యాన్ని పెంచుకుంటూ ప్రాంతీయ ప్రభావాన్ని విస్తరించేందుకు ప్రయత్నిస్తుండగా, మరోవైపు ఖఅఱ్‌వస ళ్‌ఫ్‌వం మరియు ×ంతీ్ఘువశ్రీ ఆ ప్రభావాన్ని అడ్డుకునే వ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి.

ఈ నేపథ్యంలో ఇరాన్‌కు అనుబంధంగా భావించే సాయుధ గుంపులు మరియు మిత్ర దేశాలపై దాడులు, ప్రతిదాడులు చోటుచేసుకుంటున్నాయి. పశ్చిమాసియాలో ఏర్పడిన ఈ ఘర్షణాత్మక వాతావరణం ప్రాంతీయ రాజకీయాలను మరింత సంక్లిష్టంగా మార్చింది. ఇరాన్ రాజకీయ వ్యవస్థలో అత్యంత ప్రభావవంతమైన నాయకుడిగా భావించబడే సుప్రీం లీడర్ అలీ ఖమేని చుట్టూ కూడా అంతర్జాతీయ రాజకీయ చర్చలు తీవ్రంగా జరుగుతున్నాయి. భవిష్యత్తులో నాయకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశమున్న వ్యక్తిగా తరచూ వినిపించే పేరు మోజుతాబా ఖమేని. ఈ పరిణామాలన్నీ పశ్చిమాసియాలో రాజకీయ సమీకరణాలను మరింత క్లిష్టంగా మార్చుతున్నాయి

**దేశాల మద్దతు... పెరుగుతున్న శక్తి సమీకరణాలు**

ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో ప్రపంచ శక్తులు కూడా తమ తమ మద్దతులను ప్రకటిస్తూ రాజకీయ సమీకరణాలను మార్చుతున్నాయి.

యునైటెడ్ స్టేట్స్ మరియు ఇజ్రాయిల్ కలిసి భద్రతా వ్యూహాలను అమలు చేస్తున్నాయి. వీటికి యూకే, ఫ్రాన్స్ వంటి పాశ్చాత్య దేశాలు రక్షణ పరమైన మద్దతు అందిస్తున్నాయి.

ఇంకొవైపు గల్ఫ్ ప్రాంత దేశాలు అయిన ూఱబంఱ ూతీ్ఘుఎఱు, ఖఅఱ్‌వస ూతీ్ఘుఎ జుఎఱతీ్ఘ్‌వం, ఖబఱ్ఘుఱ్, వంటి దేశాలు అమెరికా వైపు నిలుస్తున్నాయి. అదేవిధంగా రష్యా ఇరాన్‌కు సాంకేతిక మరియు వ్యూహాత్మక మద్దతు అందిస్తున్నట్లు అంతర్జాతీయ విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఇరాన్ ప్రభావ పరిధిలో ఉన్నట్లు భావించే సిరియా, లెబెనాన్, యామన్ వంటి ప్రాంతాలు కూడా ఈ ఘర్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ఈ పరిస్థితులు పశ్చిమాసియాను ప్రపంచ శక్తుల పోరాట వేదికగా మార్చుతున్నాయి.

**యుద్ధం ప్రభావం... ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ముప్పు**

పశ్చిమాసియా యుద్ధం ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇంధన సరఫరా వ్యవస్థపై దాని ప్రభావం అత్యంత కీలకం.

ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన మార్గం అయిన స్ట్రైట్ ఆఫ్ హోర్మోజ్ దిగ్బంధం అయితే ప్రపంచ మార్కెట్లలో పెద్ద ఎత్తున సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. ఈ మార్గం ద్వారా ప్రపంచానికి వెళ్లే ముడి చమురులో గణనీయమైన భాగం సరఫరా అవుతుంది.

**ఈ మార్గంలో అంతరాయం ఏర్పడితే**

- క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరగడం
- ద్రవ్యోల్బణం పెరగడం
- ప్రపంచ మార్కెట్లలో అస్థిరత
- పెట్టుబడుల తగ్గుదల
- ఆర్థిక మాంద్యం వంటి

పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

ప్రత్యేకించి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కోవడంలో తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉంది.

**భారత గమ్యం... సమతుల్య దౌత్యానికి పరీక్ష**

ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందుతున్న ఇండియా ఈ పరిణామాలను అత్యంత జాగ్రత్తగా గమనిస్తోంది. భారతదేశానికి అవసరమైన ముడి చమురులో గణనీయమైన భాగం హార్ముజ్ జలసంధి మార్గం ద్వారానే దిగుమతి అవుతుంది. అందువల్ల పశ్చిమాసియాలో జరిగే యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటివరకు భారత్ ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, సిరియా వంటి దేశాలతో సమతుల్య దౌత్య సంబంధాలను కొనసాగిస్తూ తటస్థ విధానాన్ని అనుసరిస్తోంది. ఈ సమతుల్యతే ఇప్పటివరకు భారత విదేశాంగ విధానానికి బలం. అయితే ప్రపంచ శాంతి పరిరక్షణలో కీలక పాత్ర పోషించగల సామర్థ్యం ఉన్న భారత్ అవసరమైనప్పుడు చురుకైన దౌత్య చర్యలు చేపట్టాల్సిన అవసరం కూడా ఉందని అంతర్జాతీయ వర్గాలు సూచిస్తున్నాయి. పశ్చిమాసియాలో మళ్లీ అగ్గిరాజేసిన యుద్ధం ప్రపంచ శాంతికి పెద్ద సవాలుగా మారుతోంది. ప్రాంతీయ రాజకీయాలు, ఇంధన భద్రత, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ---ఈ మూడు అంశాలు ఇప్పుడు పరస్పరం అనుసంధానమై ఉన్నాయి. యుద్ధం కొనసాగితే దాని భారం చివరికి సామాన్య ప్రజలపైనే పడుతుంది. అందుకే ప్రపంచ దేశాలు తక్షణమే దౌత్య మార్గాలను అనుసరించి ఈ సంక్షోభాన్ని తగ్గించేందుకు ముందుకు రావాలి. శాంతి స్థిరపడితేనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు, ముఖ్యంగా భారతదేశానికి స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

**గోరుపాటి శంకర్**
**(రచయిత, జర్నలిస్టు)**
**ఎం.ఏ తెలుగు -- ఉస్మానియా విశ్వవిద్యాలయం**
**ఎం.సి.జె**



## ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




**తలకొండపల్లి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, "పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాసి అందరూ ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి" అని విజ్ఞప్తి చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు దాత వానరాసి వెంకటేష్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి, విజయ్‌కుమార్, మాజీ జెడ్పీ కోఆప్షన్ ముజిబుర్ రహ్మాన్, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, యువ నాయకుడు వానరాసి వెంకటేష్, వార్డు సభ్యుడు ఎం.డి. సుభాన్, రిపోర్టర్లు సిహెచ్. విష్ణువర్ధన్ యాదవ్, జి. విజయ్‌కుమార్ యాదవ్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, హైస్కూల్ హెడ్‌మాస్టర్ నసీమ సుల్తానా, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సుపరిపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ మట్ట యాదమ్మ



**వెల్దండ, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్, ఉపసర్పంచ్ శ్రీను హాజరయ్యారు. వారిని ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాలది రంగనాథం, గుద్దటి కిష్టల్, మారేపల్లి శ్రీను, ముదికొండ రమేష్, శేఖర్, రాఘవరెడ్డి, చీముల తిరుపతి రెడ్డి, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, రేవల్లి రాజు, గ్రామ కార్యదర్శి గిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మర మొల్లమాంబ జయంతి వేడుకలు



**వెల్దండ, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శుక్రవారం శ్రీ కొమ్మర మొల్లమాంబ 586వ జయంతి వేడుకలను శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెల్దండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, శాలివాహన సంఘం అధ్యక్షుడు గంగాపురం రమేష్, ఉపాధ్యక్షుడు కొంట్ల శేఖర్, కోశాధికారి గంగాపురం మల్లేష్, గంగాపురం చంద్రశేఖర్, జిల్లెల వెంకటేష్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్



**షాద్‌నగర్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో మున్సిపల్ వైస్‌చైర్మన్ అంధే మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, రంజాన్ పవిత్ర మాసం ఆత్మశుద్ధి, క్రమశిక్షణ, దైవారాధనకు ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్లు మురళీమోహన్ (అప్పి), బచ్చలి నరేష్, ముబారక్ అలీ ఖాన్, సర్వర్ పాషా, ఖదీర్, గంగమోని సత్తయ్య, శ్రీశైలం గౌడ్, అనిల్, మహేందర్, శ్రీకాంత్ ముదిరాజ్, పాషా, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మొల్ల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**నల్లగొండ, మార్చి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల (మొల్లమాంబ) జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్ లో మొల్ల జయంతి ఉత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం( టి ఆర్ కె ఎస్ ) నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నిమ్మనగోటి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ 16వ శతాబ్దంలో కృష్ణదేవరాయల కాలంలో, కుమ్మరి కులంలో పుట్టి కవయిత్రిగా మొల్ల గుర్తింపు పొందారని, సంస్కృత రామాయణాన్ని తేట తెలుగులో పద్యకావ్యంగా మలచి మనకందించిన తొలి కవయిత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి రమేష్, చిట్టిమల్ల దశరథ, నిదానం పల్లి వెంకటస్వామి, ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి శ్రీనివాస్, చేతరాజుపల్లి రాము, యువత విభాగం జిల్లా కన్వీనర్ ఏరుకొండ హరి, కట్టంగూరు మండల కన్వీనర్ నిమ్మనగోటి సత్తయ్య, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు దొడుకు సత్యనారాయణ, ఆమంచి విజయ్ కుమార్, తిరుమల రాములు, కంభంపాటి నరసింహ, ఎర్ర సైదులు, సూర ఆంజనేయులు, ఊటుకూరి సాయి చరణ్, నిమ్మనగోటి జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## పదవ తరగతి వార్షిక పరీక్షలకు జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు ఎస్పీ :శరత్ చంద్ర పవార్



**నల్లగొండ,మార్చి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఈ నెల 14 నుంచి వచ్చే నెల 16 వరకు పరీక్షలు నిర్వహణలో భాగంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144) అమలులో ఉంటుందని పరీక్ష కేంద్రాల వద్ద 500 మీటర్ల పరిధిలో గుంపులు గుంపులుగా చేరడంపై నిషేధం విధించినట్లు పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు తాత్కాలికంగా మూసివేత ఉంటుందని ప్రశ్నాపత్రాల లీకేజీ, కాపీయింగ్ నివారణకు ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేసినట్లు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లో పేర్కొన్న సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పరీక్షా హాల్‌లోకి ప్రవేశించే సమయంలో ప్రధాన గేట్ వద్ద పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని, అభ్యర్థులు వారికి సహకరించాలని పరీక్షా కేంద్రాల వద్ద లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధించారు విద్యార్థులు సెల్ ఫోన్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని సూచించారు.

## అన్ని దాన ల కన్నా అన్నదానం గొప్పదని లైన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ జోన్ పర్సన్ డాక్టర్ ఝాన్సీ రాణి



**నల్లగొండ,మార్చి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** శుక్రవారం హైదరాబాద్ కు చెందిన సంతోషమ్మ 100వ జయంతి సందర్భంగా మదర్ తెరిసా హోమ్ లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ఆమె మాట్లాడుతూ మానసిక వికలాంగులు, వృద్ధులకు మదర్ తెరిసా సంస్థ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని అన్నారు. తమ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ఇంకా గ్రామీణ ప్రాంతాలలోసేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సంతోషమ్మ కుమార్తె ఇందిరా వినాయకరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి లయన్స్ క్లూ ఆఫ్ మానస గ్లోబల్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ టీఎన్జీవో అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, మంగ్తా నాయక్, లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ సభ్యులు మాధవి, సుజాత, పద్మ క్రాంతి, సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో ఆకస్మిక తనిఖీలు



**మహబూబాబాద్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని వివిధ విభాగాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు, హాజరు పట్టికను పరిశీలించి, ఆన్లైన్ ఫైలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాలలో పరిశుభ్రత పాటించాలని, పెండింగ్ ఫైల్స్‌ను త్వరగా క్లియర్ చేయాలని, ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేదా సంబంధిత విభాగానికి సిఫారసు చేసి పరిష్కార మార్గం చూపించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల క్లియరెన్స్, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా ఉండాలని సూచించారు.ఈ తనిఖీలకు అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పవన్‌కుమార్, సిబ్బంది వెంట ఉన్నారు.

## కడ్తాల్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

-పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్, మార్చి 13 ( నీలగిరి ఎక్స్ ప్రేస్ )** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పట్టణంలోని ఎంబిఏ గార్డెన్'లో ముస్లిం సోదరులకు మాజీ కోప్షన్ సభ్యుడు, వార్డు సభ్యుడు జహంగీర్ బాబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల్ సర్పంచ్ రాయి కంటి బిక్షపతి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి విందు స్వీకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# డా.అంబేద్కర్ స్థాపించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 99 ఏళ్లు ఆవిర్భావ దినోత్సవం

-అంబేద్కర్ స్ఫూర్తిగా మరో సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుడుతాం.
-డా. బుర్రి వెంకన్న... జిల్లా రాములు.



**దేవరకొండ మార్చి 13. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో 99వ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్నం డాక్టర్ బుర్రి వెంకన్న పాల్గొని మాట్లాడుతూనేటికీ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ డాక్టర్ అంబేద్కర్ చేతుల మీదుగా స్థాపించబడి 99 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ ఆల్ ఇండియా సమత సైనిక్.దళ్. స్థానిక ఆఫీసు ముందు నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు జెండావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న డాక్టర్ బుర్రి వెంకన్న పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ
బాబాసాహెబ్ ఉద్యమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సంస్థ నాటి అంబేద్కర్ ఉద్యమంలో పాత్ర గురించి నేడు ఆ సంస్థ ఆవశ్యకత గురించి గుర్తు చేశారు చరిత్ర తెలియని వారు చరిత్ర నిర్మించలేరు. అన్న సూక్తిని డాక్టర్ బాబాసాహెబ్ కాన్పూర్ లో 30జనవరి1944 నాడు మాట్లాడుతూ.....ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సైనికుడు అంటే
తలను అరచేతిలో పెట్టుకొని యుద్ధం కోసం సిద్ధమైన వీర యోధుడు అని పేర్కొన్నాడు
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక ఉద్యమాలు ప్రారంభించి సభలు సమావేశాలు నిర్వహిస్తున్న కాలంలో అగ్ర కులస్తులు ఈ సభలను సమావేశాలను జరగకుండా దాడి చేసేవారు అగ్రకులస్తుల దాడులను ఎదుర్కొనేందుకు సభలు సమావేశాలు సవ్యంగా జరిగేందుకు సమాజం పట్ల పూర్తి బాధ్యత కలిగిన బ్రిటిష్ ఇండియా ప్రభుత్వంలో సైనికులుగా పనిచేసి పదవి విరమణ చేసిన వారిని సమావేశపరిచి మన సమాజం కోసం మీరు కృషి చేయాలని 13 మార్చి 1927 నాడు వారితో సమతా సైనిక్ దళ్ సంస్థను స్థాపించాడు ఆ తర్వాత మహద్ చెరువు పోరాటం లో 25 డిసెంబర్1927 మనుస్మృతి దహన కార్యక్రమంలో 3 మార్చి 1930 నాడు కాలారం టెంపుల్ ప్రవేశ ఉద్యమంలో నేను పుట్టడమైతే హిందువుగా పుట్టాను చావడం మటుకు హిందూ మతంలో చావనని ప్రకటించిన 13 అక్టోబర్ 1935 యోలా మహాసభ నిర్వహణ లోనూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు వెన్ను దన్నుగా ఉన్న సంస్థ ఆ తరువాత
30 జనవరి 1944 కాన్పూర్ లో సమతా సైనిక్ దళ్ రెండో సమావేశంలో సంఘానికి నియమావళి రచనా సంఘాన్ని ఏర్పాటు చేసి ఆ సమితి నియమావళి చిత్తుప్రతి కి తుదిమెరుగులుదిద్ది సమతా సైనిక్ దళ్ పేరును ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్, గా బాబాసాహెబ్ అంబేద్కర్ మార్పు చేసిన ఈ సందర్భంలో బాబా సాహెబ్ మాట్లాడుతూ దళ్ సైనికుడు అంటే తలను అరిచేతిలో పెట్టుకొని యుద్ధంకోసం సిద్ధమైన వీర యోధుడు భారతదేశ సైనికులకు ఏమాత్రం తీసిపోని నైతిక విలువలు క్రమశిక్షణ శారీరక శిక్షణ మరియు మానసిక శిక్షలు కలిగిన సైనికుల వలె దృఢంగా ఉండాలని శిక్షణను ఇచ్చాడు. అంత గొప్ప సంస్థలు పనిచేయడం మనం అదృష్టంగా భావించాలని ఆయన గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ కన్వీనర్ వస్కుల రాజ్ కుమార్ . నియోజకవర్గ న్యాయ సలహాదారు నక్క వెంకటేష్. అడ్వకేట్. జిల్లా మహిళా అధ్యక్షురాలు . శ్రీమతి.శోభారాణి చిన్న అడిచర్ల పల్లి సర్పంచ్ పందుల వెంకటయ్య.. కూర దేవేందర్ వస్తువుల కృష్ణ గిరి. జిల్లా నాయకులు వరాల పెద రామచంద్రం. నియోజకవర్గ కార్యదర్శిలు. ఖండేల వెంకన్న అన్యపాక సంజీవ కొండమల్లేపల్లి కన్వీనర్ మేదరి ప్రసాద్ పీప పల్లి వైస్ ప్రెసిడెంట్ చేపూరి లక్ష్మయ్య. చంటి. తదితర దళ్ సభ్యులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల లోపు వారికి పొగాకు విక్రయం నేరం





- ఎస్పీ డా. శబరీష్

**మహబూబాబాద్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఉన్న షాపులపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు.తనిఖీలలో భాగంగా కిరాణా షాపులు, టీ స్టాల్స్, పాన్ షాపులు పరిశీలించి, విద్యార్థులకు హానికరమైన వస్తువుల విక్రయంపై ప్రత్యేక దృష్టి సారించారు. షాపు యజమానులకు సూచనలు చేస్తూ, కాట్ప యాక్ట్--2003 సెక్షన్ 6(ఎ) ప్రకారం 18 సంవత్సరాల లోపు వారికి సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు విక్రయించడం నేరమని, సెక్షన్ 6(బీ) ప్రకారం విద్యాసంస్థల 100 గజాల పరిధిలో పొగాకు విక్రయం చట్ట విరుద్ధమని తెలిపారు.అలాగే జేజే యాక్ట్--2015 సెక్షన్ 77 ప్రకారం 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా ఉంటుందని హెచ్చరించారు. ఎన్‌డిపిఎస్ యాక్ట్--1985 ప్రకారం మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా, వినియోగం తీవ్రమైన నేరమని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.షాపుల వద్ద “18 సంవత్సరాల లోపు వారికి పొగాకు ఉత్పత్తుల విక్రయం చేయరాదు” అనే బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు పాటించని దుకాణాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, “విద్యార్థులను మాదకద్రవ్యాలు, చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలి. సమాజం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి బాధ్యత తీసుకుంటేనే విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించవచ్చు” అని పేర్కొన్నారు.

## రంజాన్ మాసం శాంతి, సహనానికి ప్రతీక : ఉప్పల వెంకటేష్






**ఆమనగల్లు, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పవిత్ర రంజాన్ మాసం శాంతి, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని మిషన్ భగీరథ మాజీ వైస్‌చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు.ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు సయ్యద్ ఖలీల్‌తో కలిసి పలువురు ముస్లింలకు పండ్లు, ఖజూర్లు అందించి ఉపవాస దీక్షలు విరమించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, “ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయి. ఉపవాస దీక్షలు కుటుంబంతో పాటు సమాజంలో శాంతి, ప్రేమ, సోదరభావం, దాతృత్వం పెంపునకు దోహదపడతాయి” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, దుడ్డ ఆంజనేయులు, ఎనుమల్ల రమేష్, అనుష శ్రీశైలం, నాగిళ్ల జగన్, మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జహంగీర్, చుక్క నిరంజన్ గౌడ్, వస్పుల సాయిలు, వద్దేమోని శివకుమార్, గుజ్జరి గోపి, చాంద్ పాష, పూసల భాస్కర్, మంచుకొండ జగదీష్, కిషోర్ నాయక్, సైదులు గౌడ్, ఈశ్వర్, చక్రి నాయక్, రమేష్ నాయక్, చాంద్, యాదగిరి, రంజిత్, టిప్పు సుల్తాన్, జహంగీర్, మహబూబ్, షరీఫ్, బాబా, అబ్బు, ఫరూక్, అహ్మద్, హనీఫ్, ఖలీమ్, అఫ్రోజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే సమాజ భవిష్యత్తు

### : డాక్టర్ సీతారాం నాయక్



**మహబూబాబాద్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కేంద్రంలోని 8వ వార్డు బాబు నాయక్ తండా, సాంక్రియా తండా ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు బీజేపీ నాయకులు డాక్టర్ ధరంసోత్ సీతారాం నాయక్ పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “విద్యార్థులు గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ఇష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు సాధించాలి. రేపటి నుండి ప్రారంభమయ్యే పరీక్షల్లో మన 8వ వార్డు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మంచి పేరు తెచ్చుకోవాలి” అని ఆకాంక్షించారు. అలాగే, “విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసే ఈ కార్యక్రమానికి ఎలాంటి రాజకీయాలు, విభేదాలకు సంబంధం లేదు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా విద్యార్థుల అభివృద్ధి కోసం పని చేయాలి. విద్యార్థుల కోసం మంచి విద్య, వారి భవిష్యత్తు, సమాజ అభివృద్ధి ప్రధాన లక్ష్యం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోత్ శంకర్, అంగన్వాడీ టీచర్లు వసంత, శారద, స్థానిక నాయకులు రమేష్, వీరు, యువజన సభ్యులు, ఎస్ఎస్సి విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం : ఎస్సై దీపికా రెడ్డి




**మహబూబాబాద్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లోక్ అదాలత్‌లో భాగంగా మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి బండి నడిపిన ఐదుగురు వ్యక్తులను శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టగా, జిల్లా కోర్టు జరిమానా విధించింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై దీపికా రెడ్డి మాట్లాడుతూ, “రోడ్డు భద్రతలో భాగంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అలాంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయి. ప్రజలు తమ భద్రతను, ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలంటే మద్యం సేవించి వాహనాలు నడపడం మానుకోవాలి” అని సూచించారు.

## ఏకాగ్రతతో పరీక్షలు రాయాలి



**ఆమనగల్లు, మార్చి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నేటి (శనివారం) నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటన ఆయన మాట్లాడుతూ.. టెన్త్ అనేది భవిష్యత్ కు పునాది అని, విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలని సూచించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించాలని ఆయన కోరారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**ఆమనగల్లు, మార్చి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ 12 వ వార్డు శాంతి నగర్ కాలనీకి చెందిన గడిగ నర్సింహా గౌడ్, కర్నాటి సురేష్ మాతృమూర్తి కర్నాటి లక్ష్మమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఛైర్మన్ పత్యనాయక్ వార్డు కౌన్సిలర్ నాగిళ్ళ జగన్ స్థానిక నాయకులతో కలిసి మృతుల పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. కౌన్సిలర్ జగన్ ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు మృతుల కుటుంబాలకు 5 వేల చొప్పున రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట నాయకులు అప్పం శ్రీను, కాలే మల్లయ్య, ఒగ్గు మహేష్, కుమార్ గౌడ్, దేవరశెట్టి మహేష్, వెంకటేష్ గౌడ్, పర్వతాలు తదితరులు ఉన్నారు.

# చెరువుల అభివృద్ధి, నీటి సంఘాల పై మంత్రి ఉత్తమ్ తో రైతు కమిషన్ సుదీర్ఘ చర్చ



**హైదరాబాద్, మార్చి 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** రైతు కమిషన్ బృందం ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో సమావేశమైంది. రాష్ట్రంలో చెరువుల అభివృద్ధి, నీటి సంఘాల ఏర్పాటుతోపాటు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. కమిషన్ గతంలోనే మేజర్ ఇరిగేషన్ నుండి మైనర్ ఇరిగేషన్‌ను విడదీసి చెరువులను అభివృద్ధి చేయాలని, నీటి సంఘాలను ఏర్పాటు చేసి చెరువుల నిర్వహణ బాధ్యత వాటికి అప్పగించాలని ప్రతిపాదించింది. దానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ సందర్భంగా రైతు కమిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 45 పేజీల నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. చెరువుల అభివృద్ధి, పరిరక్షణపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**ప్రధానంగా ఐదు అంశాలు చర్చకు వచ్చాయి:**

1. చెరువుల ఆక్రమణలు తొలగించి ఎఫ్టిఎల్ హద్దులను గుర్తించడం.
2. చెరువుల పూడికతీత చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం.
3. చెరువు కట్టలు, తూముల రిపేర్లు, మరమ్మత్తులు చేయడం.
4. ప్రతి చెరువుకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం.
5. నీటి సంఘాలను ఏర్పాటు చేయడం.

ఈ ప్రతిపాదనలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో కమిషన్ సూచించిన అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో క్రీడా, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి, చెవిటి వెంకన్న, భవానీ రెడ్డి, భూమి సునీల్, మెంబర్ సెక్రటరీ గోపాల్‌తో పాటు ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ--నీటిపారుదల నిపుణులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# పది' కేంద్రాల వద్ద పటిష్ట నిఘా



**ఆమనగల్లు, మార్చి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఆమనగల్లు పట్టణ కేంద్రంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమనగల్లు మండలంలో 524 విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ దుకాణాలు మూసి ఉంచాలన్నారు. గుంపులు గుంపులుగా ఉండోద్దని హెచ్చరించారు. పరీక్ష కేంద్రంలోని సెల్ ఫోన్ అనుమతి లేదన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి - ఎంగలి శ్రీధర్



**ఆమనగల్లు, మార్చి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని యువ నాయకులు ఎంగలి శ్రీధర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని రిషి టాలెంట్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు శివశక్తి ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ.. పరీక్షలపై భయాన్ని విద్యార్థులు విడనాడాలని తెలిపారు. స్వేచ్ఛగా పరీక్ష రాయాలని, పరీక్షల మధ్య ఉన్న విరామ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. విద్యార్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. సమయపాలన పాటించడం, చదివిన అంశాలు గుర్తు పెట్టుకోవడం, పద్ధతిగా పరీక్షలు రాయడం, కష్టతరమైన సబ్జెక్టులకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసుకోవడం వంటివి పాటిస్తే మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావచ్చని తెలిపారు. కార్యక్రమంలో శివశక్తి యూత్ సభ్యులు కుమార్ గౌడ్, గుద్దేటి మహేష్, జజ్జెల నవీన్, జాటవత్ తరుణ్, యశ్వంత్, సందర్శ్, అరుణ్, శివ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం

### - మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్




**ఆమనగల్లు, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో కమిషనర్ శంకర్ నాయక్, వార్డు కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్‌తో కలిసి శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయం, కోర్టు ఆవరణ, పోస్ట్ ఆఫీస్ వెనుక భాగంలోని వాటర్ ట్యాంకులను పరిశీలించారు. తాగునీటి, రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర సమస్యలపై చర్చించి, వాటిని సత్వరమే పరిష్కరించాలని కమిషనర్, కౌన్సిలర్లను కోరారు. అనంతరం ఛైర్మన్ పత్యనాయక్ మాట్లాడుతూ, “పట్టణంలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా తాము కృషి చేస్తున్నారు. ప్రజలు, కౌన్సిలర్లు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నిటినీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పరిష్కరిస్తాం” అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌స్పెక్టర్ రమేష్, నాయకులు కాలే మల్లయ్య, ఒగ్గు మహేష్, దేవరశెట్టి మహేష్, జంతుక శంకర్, కుమార్ గౌడ్, సాయి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**ఆమనగల్లు, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పదో తరగతి వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు ప్రారంభమై ఏప్రిల్ 14 వరకు పరీక్షలు జరగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 244 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 280 మంది విద్యార్థులు, మొత్తం 524 మంది విద్యార్థులు రెండు కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. పరీక్షల కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఆమనగల్లు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లను మండల విద్యాధికారి పాండు పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఆయన వెంట చీఫ్ సూపరింటెండెంట్ కృష్ణయ్య, డిపార్ట్మెంట్ ఆఫీసర్ వనిత, మణిపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి ఉన్నారు. అదేవిధంగా రెండు కేంద్రాల్లో 26 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్నారు.

# నూతన సీఐ కి సన్మానం




**ఆమనగల్లు, మార్చి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు ఎస్.హెచ్.ఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ వెంకటేశ్వర్లను శుక్రవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచాలను అందించి శాలువాలతో సత్కరించి అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమండ్ల రమేష్ గుప్తా, జూలూరి గోపాల్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.


## ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**ఆమనగల్, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 22వ విడత నిధులు విడుదల చేసిన సందర్భంగా ఆ మ న గ ల్ పట్టణంలో బీజేపీ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ గీత చారి మాట్లాడుతూ, “దేశంలోని ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం కింద ?2000 చొప్పున అందించే పీఎం--కిసాన్ సమ్మాన్ నిధి పథకం రైతులకు ఎంతో మేలు చేస్తోంది. రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ కావడం వల్ల ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సహాయం అందుతోంది” అని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జన్‌ధన్ బ్యాంక్ ఖాతాల ద్వారా నేరుగా రైతుల అకౌంట్లలో నిధులు జమ చేయడం ఒక విప్లవాత్మక మార్పు అని పేర్కొన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.రైతుల జీవితాలను బలోపేతం చేయడంలో పీఎం--కిసాన్ సమ్మాన్ నిధి పథకం ముఖ్య పాత్ర పోషిస్తోందని, ఈ పథకాన్ని అమలు చేస్తున్న భారత ప్రభుత్వానికి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత ప్రశాంత్, ఎర్రవోలు మహేష్, వెంకటయ్య, ధోలి మల్యా, మాజీ కౌన్సిలర్ ఝాన్సీ శేఖర్, శ్రీకాంత్ సింగ్, శ్రీశైలం యాదవ్, చెన్నకేశవులు, చెక్కల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, పార్లమెంట్ బీజేవైఎం కో--కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, బీజేపీ సీనియర్ నాయకులు అల్లాజి గౌడ్, రవి గౌడ్, బుచ్చయ్య, జంతుక జానయ్య, నరసింహ, గంజి శీను, శ్రీనివాస్ చారి, కృష్ణయ్య, కరుణాకర్, సాయి, వరికుప్పల శ్రీనివాస్, రాఘవేందర్ సజ్జ నాయక్, పాండు నాయక్, వెంకటేష్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొంగరకలాన్ మాజీ సర్పంచ్ కాకి భూపాల్ మృతి






**ఇబ్రహింపట్నం, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కొంగరకలాన్ మాజీ సర్పంచ్ కాకి భూపాల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు.తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుండి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహచరుడిగా భూపాల్ క్రియాశీలకంగా పనిచేశారు. 2001లో ఇబ్రహింపట్నం జెడ్పీటీసీగా పోటీ చేసి కొద్దితేడాతో ఓడిపోయారు. అనంతరం మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరి ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు.భూపాల్ మృతిపట్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. అలాగే రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# మిస్సైల్ రక్షణ వ్యవస్థను దక్షిణ కొరియా నుంచి తరలిస్తున్న అమెరికా..





### దక్షిణ కొరియా అసంతృప్తి

**మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడుల నేపథ్యంలో అమెరికా అప్రమత్తమైంది. ఆ దేశాలపై ఇరాన్ దాడుల నుంచి రక్షణ కోసం చర్యలు ప్రారంభించింది. దీనిలో భాగంగా గల్ఫ్ దేశాలకు అమెరికా సిద్ధం చేసిన డిఫెన్స్ రక్షణ వ్యవస్థను తరలిస్తోంది. టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్ (టీహెచ్ఏఏడీ) మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్ అని పిలిచే ఈ రక్షణ వ్యవస్థను అమెరికా.. గల్ఫ్ దేశాలకు తరలించడం ఇప్పుడు సంచలనంగా మారింది. కారణం.. ఈ వ్యవస్థ దక్షిణ కొరియాలో ఉండటమే.ఉత్తర కొరియాతో దక్షిణ కొరియాకు, అమెరికాకు ఉన్న శతృత్వం గురించి తెలిసిందే. అందుకే అటు దక్షిణ కొరియాకు అండగా ఉంటూనే, ఉత్తర కొరియాను ఎదుర్కొనేందుకు వీలవుతుందనే ఉద్దేశంతో అమెరికా.. దక్షిణ కొరియాలో టీహెచ్ఏఏడీ అనే మిస్సైల్ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. అయితే, ఇప్పుడు గల్ఫ్ దేశాలకు ఇరాన్ నుంచి రక్షణ కావాలి కాబట్టి.. ఈ సిస్టమ్‌ను చాలా వరకు మిడిల్ ఈస్ట్‌కు తరలిస్తోంది అమెరికా. ఇదే ఇప్పుడు దక్షిణ కొరియా అసంతృప్తికి కారణంగా నిలుస్తోంది. ఎందుకంటే ఈ వ్యవస్థ దక్షిణ కొరియా నుంచి వెళ్తే ఉత్తర కొరియా నుంచి వచ్చే మిస్సైళ్లను అడ్డుకోవడం కష్టమవుతుంది. ఈ దేశ భద్రత ప్రమాదంలో పడుతోంది. అందుకే అమెరికా నిర్ణయంపై ద.కొరియా అసంతృప్తి వ్యక్తమవుతోంది. అమెరికా ఆర్మీ బేస్‌ను, డిఫెన్స్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోనిచ్చినప్పుడే దక్షిణ కొరియా ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం ఆ దేశాన్ని రక్షించాల్సిన బాధ్యత అమెరికాదే. అలాంటిది ఇప్పుడు ఆ దేశ రక్షణకు ఉపయోగపడే టీహెచ్ఏఏడీని వేరే దేశాలకు తరలిస్తే తమ భద్రత ఎలా అని ద.కొరియా ఆందోళన చెందుతోంది. ద.కొరియాలో అమెరికాకు చెందిన ఆర్మీ బేస్ ఉంది. ఇక్కడ యూఎస్ అణ్వాయుధాలతోపాటు 28,500 మంది అమెరికన్ సైన్యం, సర్ఫేస్ టు ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ వంటివి అమెరికా ఏర్పాటు చేసింది. అమెరికా నిర్ణయాన్ని ద.కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ వ్యతిరేకించారు. అయితే, ఇప్పుడు గల్ఫ్ మిషన్ పూర్తైన తర్వాత ఆ సిస్టమ్‌ను తిరిగి తమ దేశానికే తీసుకురావాలని ఆయన కోరుతున్నారు.అలాగే దేశ రక్షణ కోసం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా డిఫెన్స్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని అక్కడి వారు ప్రభుత్వానికి సూచిస్తున్నారు. ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో భారీ యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడి చేస్తుంటే.. ఇరాన్.. ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్ దేశాలు, టర్కీ వంటి ఇతర దేశాలపై కూడా దాడులు చేస్తోంది. అందుకే ఇరాన్ దాడుల్నుంచి తమ మిత్ర దేశాలైన గల్ఫ్ కంట్రీస్‌ను రక్షించేందుకు అమెరికా డిఫెన్స్ సిస్టమ్ తరలింపు నిర్ణయం తీసుకుంది.

# రాజస్థాన్‌లో ఫేక్ సర్టిఫికెట్లతో టీచర్ జాబ్స్

**– 19 మంది ఉపాధ్యాయులు సహా 20 మంది అరెస్టు**




**జైపూర్ మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
: రాజస్థాన్‌లో నకిలీ అథ్లెట్ల సర్టిఫికెట్లతో టీచర్ ఉద్యోగాలు పొందిన కేసులో 20 మందిని అరెస్టు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 14 జిల్లాలతోపాటు హర్యానాలోని ఒక ప్రాంతం నుంచి ఈ 20 మందిని గురువారం రాజస్థాన్ పోలీసు శాఖకు చెందిన స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్‌ఓజి) అరెస్టు చేసింది. అరెస్టయిన వారిలో 19 మంది టీచర్లు కాగా, మరొకరు ఈ స్కామ్‌కు సహకరించిన విమలేందు కుమార్ ఝా. థర్డ్ గ్రేడ్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ 2022 నియామకాల్లో ఈ స్కామ్ జరిగింది. నకిలీ తైక్వాండో సర్టిఫికెట్లు, వెరికేషన్‌లతో ‘అవుట్‌స్టాండింగ్ అథ్లెట్’ కోటా కింద 19 మంది అభ్యర్థులు టీచర్ ఉద్యోగాలను పొందారు. స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను విద్యా శాఖ అధికారులు నిర్వహిస్తున్నప్పుడు ఈ స్కామ్‌ను గుర్తించారు. అభ్యర్థులు సమర్పించిన నకిలీ సర్టిఫికేట్లలో ‘సెక్రటరీ’ అనే పదం స్పెల్లింగ్ తప్పుగా ఉండటం అధికారుల్లో అనుమానాన్ని రేకెత్తించింది. మరింతగా దర్యాప్తు చేయగా తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాతో ఎలాంటి సంబంధం లేని విమలేందు కుమార్ ఝా, అతని స్నేహితుడు రవి శర్మ.. ఆ సంస్థ పేరుతో నకిలీ ఇమెయిల్‌ను సృష్టించి ఈ సర్టిఫికేట్లు నిజమైనవే అని డైరెక్టరేట్ ఆఫ్ ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ధ్రువీకరణను పంపారు. ఈ నకిలీ సర్టిఫికెట్లను కొంతమంది బ్రోకర్ల ద్వారా అభ్యర్థులు కొనుగోలు చేశారు. ఈ స్కామ్‌లో మధ్యవర్తుల పాత్ర, వారికి చెల్లించిన మొత్తాలు, చెల్లింపు పద్ధతిని గుర్తించడానికి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

# పార్లమెంటులో అనూహ్య ఘటన

### సిఇసిని తొలగించాలంటూ ఇండియా బ్లాక్ నోటీసు



**న్యూఢిల్లీ మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌లో శుక్రవారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలంటూ ప్రతిపక్షాల కూటమి ‘ఇండియా బ్లాక్’ పార్లమెంటులో నోటీసు సమర్పించింది. సిఇసిని తొలగించాలంటూ పార్లమెంటులో నోటీసు సమర్పించడం ఇదే మొదటిసారి. 130మంది లోక్‌సభ ఎంపిలు, 63మంది రాజ్యసభ ఎంపిలు ఈ నోటీసుపై సంతకం చేశారు. ఇండియా బ్లాక్‌లో ఆప్ లేనప్పటికీ .. ఈ బిల్లుపై ఆ పార్టీ ఎంపిలు సైతం సంతకం చేశారు. స్వతంత్ర ఎంపిలు కూడా సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. ఈ నోటీసులో సిఇసిపై ఏడు అభియోగాలు పేర్కొన్నారు. ‘విధుల్లో పక్షపాత మరియు వివక్షతతో కూడిన ప్రవర్తన’, ‘ఎన్నికల్లో మోసంపై దర్యాప్తును ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకోవడం’, ‘సామూహికంగా ఓటు హక్కును కోల్పోవడం’ వంటివి నమోదు చేశారు. పాలక బిజెపికి సిఇసి అనేక సందర్భాల్లో సహాయం చేశారని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా ప్రస్తుతం అనేక రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్‌పై మండిపడ్డాయి. ఇది కేంద్రంలోని అధికార పార్టీకి సహాయం చేయడమే లక్ష్యంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశాయి. జడ్జీల (విచారణ) చట్టం, 1968 ప్రకారం, పార్లమెంటు ఉభయ సభల్లో ఒకే రోజున తీర్మానానికి నోటీసులు ఇస్తే, తీర్మానానికి ఉభయ సభల్లో ఆమోదించకపోతే ఎటువంటి కమిటీని ఏర్పాటు చేయకూడదు. తీర్మానాన్ని రెండు సభల్లో ఆమోదించిన అనంతరం, స్పీకర్ మరియు చైర్మన్ సంయుక్తంగా కమిటీని నియమించాల్సి వుంటుంది.

**అప్రాప్రియేషన్ బిల్లు -2026 ఆమోదం**

ప్రపంచ ప్రతికూలతలను ఎదుర్కొనేందుకు దేశానికి ఆర్థిక సహాయం అందించడానికి భారతదేశం ‘ఆర్థికస్థిరీకరణనిధి’ ని ప్రతిపాదించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం పార్లమెంటుకు తెలిపారు. ప్రతిపక్షాల నిరసనలతో పదేపదే వాయిదా పడిన అనంతరం లోక్‌సభ అప్రాప్రియేషన్ బిల్లు, 2026 (వినియోగాధికారమిచ్చే బిల్లు)ని ఆమోదించింది. 2025-26 ఆర్థిక సంవత్సర సేవల కోసం భారత సంఘటిత నిధి నుండి కొన్ని అదనపు మొత్తాలను చెల్లించడానికి మరియు కేటాయించడానికి ఈ బిల్లు అధికారమిస్తుంది. గ్రాంట్ల కోసం అనుబంధ డిమాండ్‌ను లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.లక్ష కోట్ల ఆర్థిక స్థిరీకరణనిధిగా వెల్లడించారు. ఇది ”ప్రపంచ ప్రతికూలతలను ఎదుర్కోవడానికి భారతదేశం ఆర్థికంగా ముందంజ వేయడానికి వీలు కల్పిస్తుంది” అని పేర్కొన్నారు.